సాక్షి 24|7

పశ్చిమగోదావరి

మంగళవారం 2-1-2018



3 వివాహిత **బలవన్మరణం** పెళ్లయిన ఆరు నెలలకే విషాదం



7 శేషాచల ప్రభ.. **నూతన శోభ** చినతిరుపతికి పోటెత్తిన భక్తులు



16 8 నుంచి సంక్రాంతి **యువజనోత్సవాలు** ఎమ్మెల్సీ రాము సూర్యారావు





- తొలిరోజు ఉదయం గందరగోళం
- సరకులు అందక కార్డుదారుల నిరాశ
- ఈపోస్‌లో ఆప్షన్ రాక నిలిచిన పంపిణీ
- మధ్యాహ్నానికి లోపాలు సరిదిద్దిన అధికారులు
- సాయంత్రం నుంచి యథావిధిగా సరఫరా

ప్చ్.. చంద్రన్న కానుక

జిల్లాకు చంద్రన్న సంక్రాంతి కానుకలు పూర్తి స్థాయిలో చేరలేదు. కొన్ని చౌక దుకాణాలకు సంక్రాంతి కానుకలు రెండు రోజుల ముందుగానే చేరినా తెల్లరేషన్ కార్డుదారులకు వాటిని డీలర్లు అందించే అవకాశం కలగలేదు. ఈపోస్‌లో చంద్రన్న కానుక ఆప్షన్ ఎంటర్ కాకపోవడంతో కానుకలు వచ్చినా డీలర్లు ఇచ్చేందుకు అవకాశం లేకుండా పోయింది.

భీమవరం టౌన్:

జనవరి 1వ తేదీన చంద్రన్న సంక్రాంతి కానుక కింద అరకిలో చొప్పున శనగపప్పు, కందిపప్పు, బెల్లం, పామాయిల్, కిలో గోధుమ పిండి, 100 గ్రాముల నెయ్యి తో కూడిన బ్యాగ్‌ను తెల్లరేషన్ కార్డుదారులకు పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో నూతన సంవత్సరం తొలిరోజు సోమవారం ఉదయం కానుకల కోసం చౌకదుకాణాలకు వెళ్ళిన కార్డుదారులకు నిరాశే ఎదురయ్యింది. ఎదురుగా సరుకులు ఉన్నా

మిగతా 2వ పేజీలో ▶



షేడ్‌నెట్‌లో వేసిన పైనాపిల్

- ప్రయోగాత్మకంగా సాగు
- కేరళ నుంచి మొక్కల దిగుమతి
- లక్ష్యాలను నిర్దేశించిన ఉద్యానశాఖ
- రైతులకు ప్రోత్సాహకాలు
- 50శాతం సబ్సిడీపై మొక్కల పంపిణీ

అంతరపంటగా పైనాపిల్

జిల్లాలో అంతర్‌పంటగా పైనాపిల్ సాగు విస్తరిస్తోంది. ప్రయోగాత్మకంగా ఇప్పటికే సుమారు 20 హెక్టార్లలో సాగు చేపట్టారు. ఈ ఏడాది 100 హెక్టార్లలో రైతులకు ప్రోత్సాహకాలు అందించి పైనాపిల్ సేద్యాన్ని చేపట్టాలని ఉద్యానశాఖ నిర్దేశించింది.

జంగారెడ్డిగూడెం:

ప్రధానంగా కొబ్బరి, జీడిమామిడి, మామిడి, పామాయిల్, అరటి తదితర తోటల్లో పైనాపిల్‌ను అంతర్‌పంటగా వేసుకోవచ్చు. దీని వల్ల రైతుకు అదనపు ఆదాయం లభిస్తుంది. ఖర్చు కూడా పెద్దగా ఉండదు. ఖర్చు తక్కువ ఆదాయం ఎక్కువగా ఉండటంతో ఉద్యానశాఖాధికారులు రైతులకు పైనాపిల్‌ను అంతర్‌పంటగా వేసుకునేందుకు ప్రోత్సహిస్తున్నారు.

కేరళ నుంచి దిగుమతి: పైనాపిల్ మొక్కలను కేరళ నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. కేరళలోని తిరుచ్చూరు పైనాపిల్ రీసెర్చ్ సెంటర్‌తో అంగీకారం కుదుర్చుకుని మొక్క ఒక్కొక్కటి రూ.8 కి కొనుగోలు చేస్తున్నారు. వీటి

మిగతా 2వ పేజీలో ▶

ఎస్సీ కార్పొరేషన్‌లో

ఆరుగురు తాత్కాలిక ఉద్యోగులపై వేటు

- శాశ్వతంగా తొలగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు
- వీరిపై క్రిమినల్ కేసు పెట్టిన ఈడీ

సాక్షి ప్రతినిధి, ఏలూరు :

పశ్చిమగోదావరి జిల్లా ఎస్సీ సేవా సహకార సంఘం లిమిటెడ్‌లో పనిచేస్తున్న ఆరుగురు తాత్కాలిక ఉద్యోగులను శాశ్వతంగా విధుల నుంచి తొలగిస్తూ కలెక్టర్ కాటంనేని భాస్కర్ ఆదేశాలు జారీ చేశారు. ఎస్సీ కార్పొరేషన్‌లో మూడు దశాబ్దాల క్రితం వీరు రోజువారీ వేతనంపై విధుల్లో చేరారు. ఆ తర్వాత కూడా కేడర్ స్ట్రెంగ్త్ మంజూరు లేకపోయినా ఇంకిమెంట్లు,

మిగతా 2వ పేజీలో ▶

ఆరుగురు తాత్కాలిక ఉద్యోగులపై వేటు

▶ మొదటి పేజీ తరువాయి

అర్జిత సెలవులు ఇస్తూ వచ్చారు. దీనిపై గత ఏడాది అక్టోబర్‌లో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఉన్నతాధికారులను మోసం చేశారని త్రీటౌన్ పోలీసు స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఇందులో ఒకరిని అరెస్టు చేశారు. వీరు 2005లో జూనియర్ అసిస్టెంట్ కేడర్ పొంది దానికి అనుగుణంగా వేతనాలు పొందుతూ వస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ అదనపు జాయింట్ కలెక్టర్‌ను విచారణాధికారిగా నియమించారు. ఆయన విచారణలో నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నట్లు తేలింది. దీంతో వీరి ఇంక్రిమెంట్లు నిలుపుదల చేస్తూ కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. ఈ ఆదేశాలపై సదరు ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. తాము మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్నామని, ఉన్నతాధికారుల ఆమోదంతోనే తమకు ప్రమోషన్లు వచ్చాయని వాదించారు. ఈ కేసు పెండింగ్‌లో ఉండగానే క్రిమినల్ కేసులు నమోదు చేయడం ఒకరిని అరెస్టు చేయడం జరిగింది. కేసు నమోదు చేయడంతో వీరు విధులకు హాజరుకాకుండా వేరే చోట్ల నుంచి బయోమెట్రిక్ ద్వారా హాజరు వేస్తున్నారు. దీంతో వీరి బయోమెట్రిక్‌ను కలెక్టర్ రద్దు చేశారు. గత నెల 16న వీరిని ఎందుకు తొలగించకూడదో చెప్పాలంటూ పదిరోజుల వ్యవధితో కలెక్టర్ నోటీసు జారీ చేశారు. దీనికి సమాధానం రాకపోవడంతో గత నెల 30న వీరిని శాశ్వతంగా తొలగిస్తున్నట్లు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

ఏలూరు టౌన్ : ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని జెడ్పీ చైర్మన్ బాపిరాజు చెప్పారు. జెడ్పీ చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో పంచాయతీరాజ్ మినిస్టీరియల్ అసోసియేషన్ ప్రచురించిన వార్షిక క్యాలెండర్‌ను బాపిరాజు ఆవిష్కరించారు. అధ్యక్ష, కార్యదర్శులు జి.శ్రీధర్‌రాజు, ఆకుల వెంకట సుబ్బరాయన్, కె.ప్రసన్న, ప్రకాష్, పి.సత్యనారాయణ పాల్గొన్నారు.

అంతరపంటగా పైనాపిల్

▶ మొదటి పేజీ తరువాయి

రవాణా కోసం మరో 3 రూపాయలు అవుతుంది. అంటే మొక్క ఒక్కొక్కటి ఇక్కడికి చేరే సరికి 11 రూపాయలు పడుతోంది. దీనిలో రైతులకు 50శాతం సబ్సిడీ ఇచ్చి ఉద్యాన శాఖ అధికారులు పైనాపిల్ పంటను ప్రోత్సహిస్తున్నారు.

పైనాపిల్ రకాలు

జిల్లాలో ప్రధానంగా కేరళ నుంచి దిగుమతి చేసుకున్న మారిషస్, క్యూ రకాల పైనాపిల్ మొక్కలను రైతులకు అందిస్తున్నారు. ఈ రెండు రకాలు అధిక దిగుబడిని ఇస్తాయని అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటి వరకు ఈ ప్రాంతంలో అక్కడక్కడా రైతులు పైనాపిల్ వేసినప్పటికీ కేవలం సింహాచలం వెరైటీ మాత్రమే పండించేవారు. వాటికి ప్రభుత్వం ప్రోత్సాహం లేక రైతులు సాగును తగ్గించి వేశారు. దీంతో ఉద్యానశాఖ రైతులను కొత్తపంటల వైపు ప్రోత్సహించే దిశగా పైనాపిల్‌ను అంతరపంటగా ప్రోత్సహిస్తోంది. మారిషస్, క్యూ రకాలు దిగుబడి ఎక్కువ రావడమే కాకుండా కాయ సైజు పెద్దగా ఉండి, నాణ్యత కలిగి ఉంటుంది.

ప్రయోగాత్మకంగా చింతలపూడి మండలంలోను, చాగల్లు మండలం కలవలపల్లి, ఉండ్రాజవరం తదితర మండలాల్లో రైతులను ప్రోత్సహించి ఉద్యానశాఖ ఇప్పటికే సుమారు 20 హెక్టార్లలో పైనాపిల్ పంటను సాగు చేయించింది.

తక్కువ పెట్టుబడి, ఎక్కువ ఆదాయం

పైనాపిల్ పంటను పండించేందుకు తక్కువ పెట్టుబడి అవుతుంది. ఎక్కువ ఆదాయం లభిస్తుంది. పైనాపిల్ పంట 10 నుంచి 12 నెలలలోపు చేతికి వస్తుంది. ప్రధాన పంటకు అందించిన సాగునీరు, ఎరువులతో అంతరపంటగా వేసిన పైనాపిల్ సేద్యం సులభతరం అవుతుంది. దీని వల్ల కేవలం భూసారంతో పైనాపిల్ పండుతుంది. ఎరువుల వినియోగం అవసరం లేదు. ఈ పంటకు మెట్టప్రాంతం అనుకూలం. ఒక్కొక్క పైనాపిల్ కాయ మార్కెట్‌లో రూ.50 నుంచి రూ. 60 వరకు ధర పలుకుతోంది. ఒక ఎకరానికి సుమారు 10 వేల నుంచి 16 వేల మొక్కల వరకు నాటుకోవచ్చు. దీంతో రైతుకు అదనపు ఆదాయం చేకూరుతుంది.



అరటితోటలో అంతరపంటగా వేసిన పైనాపిల్

లాభదాయకం



పైనాపిల్ అంతరపంటగా లాభదాయకం. రైతుకు పెద్దగా ఖర్చు లేకుండా ఆదాయం సమకూర్చుతుంది. ప్రధానంగా మెట్టప్రాంతం ఈ పంటకు అనుకూలం. కొబ్బరి, జీడిమామిడి, మామిడి, ఆయిల్‌పామ్, అరటి తోటల్లో ఈ పంటను వేసుకోవచ్చు. రైతులకు రాయితీ ఇచ్చి పైనాపిల్ పంటను ప్రోత్సహిస్తున్నాం.

– ఎ.దుర్గేష్, ఏడీ, ఉద్యానశాఖ, జంగారెడ్డిగూడెం

ప్రజలకు మెరుగైన సేవలందించాలి

ఎస్పీ రవిప్రకాష్

ఏలూరు టౌన్ : కొత్త ఏడాదిలో జిల్లా ప్రజలకు పోలీసులు మరింత మెరుగైన సేవలందించాలని ఎస్పీ ఎం.రవిప్రకాష్ కోరారు. నూతన సంవత్సరం సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది ఎస్పీ ఎం.రవిప్రకాష్‌కు సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో వందలాది మంది పోలీసులు, అధికారులు ఎస్పీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని డీఎస్పీలు గజమాలతో సత్కరించారు. ఏలూరు డీఎస్పీ కె.ఈశ్వరరావు, ఏఆర్ డీఎస్పీ వీఎస్ వాసన్, సీసీఎస్ డీఎస్పీ ఆకుల సత్యనారాయణ, ఎస్‌బీ డీఎస్పీ శ్రీనివాసరావు, ట్రాఫిక్ డీఎస్పీ పి.భాస్కరరావు ఉన్నారు.



ఎస్పీ ఎం.రవిప్రకాష్‌ను గజమాలతో సత్కరిస్తున్న డీఎస్పీలు

కిశోర బాలికల పథకం లబ్ధిదారుల కుదింపు

ఏలూరు అర్బన్ : 11 నుంచి 18 ఏళ్లలోపు వయసు కలిగిన బాలికలకు నెలనెలా 5 కిలోల బియ్యం, 435 గ్రాముల నూనె, కేజీ కందిపప్పుతో పాటు వారానికి 4 కోడిగుడ్లు ఉచితంగా అందించే కిశోరబాలికా సంక్షేమ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం దాదాపుగా మంగళం పాడేసింది. ఈ పథకం కింద అర్హులను కుదించింది. 11 నుంచి 18 ఏళ్లలోపు బాలికలు సమతుల ఆహారం అందక రక్తహీనతతో అనారోగ్యం పాలవుతున్నారని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం 2012లో వారికి పోషకాహారం అందించే పథకం ప్రారంభించింది. డిసెంబర్ 1 నుంచి ఈ పథకాన్ని 15 ఏళ్ళ నుంచి 18 ఏళ్ళ బాలికలకు మాత్రమే పరిమితం చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. 11నుంచి 14ఏళ్లలోపు కిశోర బాలికలకు పోషకాహార పంపిణీ నిలిపివేసింది.

ప్చ్.. చంద్రన్న కానుక

▶ మొదటి పేజీ తరువాయి

ఈపోస్‌లో చంద్రన్న కానుక ఆప్షన్ రాక పోవడంతో డీలర్లు వాటిని అందచేయలేని పరిస్థితి ఏర్పడింది. కొన్ని దుకాణాలకు సరుకులు చేరకపోవడంతో ఇంకా సరుకులు రాలేదని డీలర్లు నచ్చచెప్పి పంపారు. కొందరు డీలర్లు దుకాణాలు తెరవలేదు. సోమవారం మధ్యాహ్నానికి ఈపోస్‌లో ఆప్షన్ ఎంటర్ అయ్యింది. దీంతో కొందరు డీలర్లు సాయంత్రం సరుకులు అందచేశారు. జిల్లాలో 2164 చౌక దుకాణాల పరిధిలో 11,97,817 మంది తెల్లరేషన్ కార్డుదారులున్నారు. జిల్లాలో 70 శాతం చౌకదుకాణాలకు మాత్రమే సంక్రాంతి కానుకలు సరఫరా చేశారు. ఇంకా 30 శాతం దుకాణాలకు సరుకులు చేరాల్సి ఉంది. ఈనెల 2వ తేదీ నుంచి జన్మభూమి ప్రారంభం కానుండడంతో సంక్రాంతి కానుకల అంశంపై గ్రామ సభల్లో చర్చవచ్చే అవకాశం ఉండడంతో ఉన్నతాధికారులు వేగంగా చర్యలు తీసుకుంటున్నారు. సంక్రాంతి కానుకలను మిగిలిన 30 శాతం చౌకదుకాణాలకు జిల్లా డిపో నుంచి వేగంగా రవాణా చేస్తున్నారు. 2వ తేదీ నుంచి అందరికీ ఈ సరుకులను అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

'పూర్తి స్థాయిలో సంక్రాంతి కానుకలు ఇస్తాం'

జిల్లాలో 70 శాతం చంద్రన్న సంక్రాంతి కానుకలు చౌకదుకాణాలకు సరఫరా చేసినట్టు సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డీఎం పీవీ కొండయ్య తెలిపారు. మరో 30 శాతం పంపిణీ చేస్తున్నామన్నారు.. మంగళవారం ఉదయానికి అన్ని చౌకదుకాణాల్లోనూ తెల్లరేషన్ కార్డుదారులందరికీ పూర్తిస్థాయిలో సరుకులు ఇవ్వడం ప్రారంభమవుతుందని చెప్పారు.

నిరశతో వెనుదిరిగా



ఉదయమే చౌకదుకాణానికి సంక్రాంతి కానుక సరుకులు తెచ్చేందుకు వెళ్లాను. అయితే సాంకేతిక లోపం వల్ల ఈరోజు ఇవ్వలేమని చెప్పారు. అది సరికాగానే సరుకులు ఇస్తామని చెప్పడంతో నిరాశతో వెనుదిరిగాను. – ఆర్.శ్యామ్

సరుకులున్నా ఇవ్వలేదు



చౌకదుకాణంలో సరుకులు వచ్చాయని అయితే ఈపోస్‌లో ఆప్షన్ ఏదో రాలేదని అది సరికాగానే సరుకులు ఇస్తామని చెప్పారు. సరుకులు లేకుండానే ఇంటికి వెళ్లాను.

– ఎం.నానాజీ

విధులు బారెడు.. సిబ్బంది మూరెడు!

- ఏలూరు రైల్వే పోలీస్‌స్టేషన్‌కు ఎస్సై కావలెను
- ఆరు నెలలుగా భర్తీకాని వైనం
- 19 మందికి 13 మంది కానిస్టేబుళ్ల విధి నిర్వహణ
- పెరుగుతున్న పనిభారం.. బాధితులకు సకాలంలో అందని న్యాయం



ఏలూరు రైల్వేస్టేషన్ ముఖద్వారం

ఏలూరు (వన్‌టౌన్): పది రైల్వేస్టేషన్ల పరిధి.. నిత్యం వేలాది మంది రాకపోకలు.. జిల్లాలో కీలకంగా ఉన్న ఏలూరు రైల్వే పోలీస్‌స్టేషన్‌ను సిబ్బంది కొరత వేధిస్తోంది. ఆరు నెలలుగా ఎస్సై పోస్టు ఖాళీగా ఉన్నా భర్తీకి నోచుకోవడం లేదు. జిల్లాలోని భీమడోలు నుంచి కృష్ణా జిల్లా గన్నవరం వరకు రైల్వే పరిధిలో జరిగే నేరాలు, ప్రమాదాల ఘటనలపై కేసులు నమోదు చేసి బాధితులకు సత్వర న్యాయం అందించాల్సిన బాధ్యత ఏలూరు రైల్వే పోలీస్‌స్టేషన్ సిబ్బందిపై ఉంది. ఇంతటి ప్రాధాన్యమున్నా ఇక్కడ ఎస్సై పోస్టు భర్తీ కాకపోవడంతో పాటు కానిస్టేబుళ్ల కొరత ఉంది. గతేడాది జూన్‌లో ఇక్కడ ఎస్సైను పలు కారణాలతో రైల్వే ఉన్నతాధికారులు బదిలీ చేశారు. అప్పటి నుంచి స్టేషన్ ఇన్‌చార్జి ఎస్సైగా ఏఏఐ వ్యవహరిస్తున్నారు. ఏలూరు రైల్వేస్టేషన్ నుంచి రోజూ సుమారు 6 వేల మంది రాకపోకలు సాగిస్తున్నట్టు స్టేషన్ మాస్టార్ వి.సత్యనారాయణ తెలిపారు. ఏలూరు జోన్ పరిధిలో 10 రైల్వేస్టేషన్లలో ఎక్కడ ఎటువంటి ప్రమాదం, నేరం జరిగినా ఇక్కడి సిబ్బంది స్పందించాల్సి ఉంటుంది. కానిస్టేబుళ్లు కూడా ఉండాల్సిన సంఖ్య కంటే ఆరుగురు తక్కువగా ఉండటంతో పనిభారం పెరుగుతోంది. రైల్వే ప్రమాదాలు, ప్రయాణికుల సామగ్రి చోరీ, అజ్ఞాన వ్యక్తుల సంచారం, పట్టాలు దాటుతూ జరిగే ప్రమాదాలపై వీరు కేసులు నమోదు చేసినా దర్యాప్తు ఆలస్యమవుతోందనే విమర్శలు వస్తున్నాయి. ఇక్కడ పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించి బాధితులకు సత్వర న్యాయం అందించాలని పలువురు కోరుతున్నారు.

ఎవరూ విల్లింగ్ ఇవ్వడం లేదు

ఏలూరు రైల్వే ఎస్సైగా పనిచేసేందుకు ఎవరూ విల్లింగ్ ఇవ్వడం లేదు. రైల్వేలో పోలీస్ సిబ్బంది కొరత కారణంగా ఎస్సైను త్వరగా నియమించలేకపోతున్నాం. త్వరలో భర్తీకి కృషిచేస్తాను. రైల్వే పరిధిలో జరిగే సంఘటనలపై సత్వరమే స్పందిస్తున్నాం. ఏలూరు రైల్వే ఇన్‌చార్జి ఎస్సైగా స్టేషన్ ఏఏఐను నియమించాం. సిబ్బంది కొరత కారణంగా కానిస్టేబుళ్లను నియమించలేకపోతున్నాం.

– జి.గంగాధరరావు, రైల్వే సీఐ, విజయవాడ

చిన్నజీడిపూడి కాలనీలో గిరిజనుడి హత్య

బలమైన గాయం.. తీవ్ర రక్తస్రావం



నాగేశ్వరరావు మృతదేహం

బుట్టాయగూడెం: మండలంలోని చిన్నజీడిపూడి కాలనీలో కట్టం నాగేశ్వరరావు (36) అనే గిరిజనుడు సోమవారం హత్యకు గురయ్యాడు. నూతన సంవత్సర వేడుకల్లో రాత్రంతా ఉత్సాహంగా గడిపిన నాగేశ్వరరావు తెల్లవారేసరికి విగతజీవిగా కనిపించడంతో గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. మృతదేహాన్ని పరిశీలించిన పోలీసులు మృతిపై అనుమానాలు వ్యక్తం చేశారు. పోలవరం సీఐ రవికుమార్ ఘటనా స్థలాన్ని పరిశీలించి గ్రామస్తులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేలేరుపాడు మండలం కొత్తూరుకు చెందిన నాగేశ్వరరావు బుట్టాయగూడెం మండలం జీడిపూడి కాలనీకి చెందిన మహిళను వివాహం చేసుకుని 10 ఏళ్ల నుంచి ఇక్కడే ఉంటున్నాడు. మూడేళ్ల క్రితం భార్య మృతిచెందినా ఇక్కడే ఉంటున్నాడు. నాగేశ్వరరావుకు కొత్తూరులో కొంత భూమి ఉందని, దీనికి పరిహారం సొమ్ము వచ్చినట్టు మృతుడి బంధువులు తెలిపారు. ఈ సొమ్ముల కోసం హత్య జరిగిందా? లేక కుటుంబ తగాదాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఎస్సై అల్లు దుర్గారావు, సిబ్బంది సోమవారం రాత్రి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జంగారెడ్డిగూడెం తరలించారు. నిందితులను గుర్తించాల్సి ఉందని చెప్పారు.

రెండు మోటార్‌సైకిళ్లు ఢీ

వ్యవసాయ సిబ్బందికి గాయాలు





జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఏఈఓ ఆదిలక్ష్మి, ఎంపీఈఓ మల్లేశ్వరి

జంగారెడ్డిగూడెం రూరల్: మండలంలోని పట్టెన్నపాలెం–తోటపల్లి గ్రామాల మధ్యలో రెండు మోటారుసైకిళ్లు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ముగ్గురు వ్యవసాయశాఖ సిబ్బందితో పాటు మరో వ్యక్తి గాయపడ్డాడు. వివరాలిలా ఉన్నాయి.. జీలుగుమిల్లి మండలంలో పనిచేస్తున్న వ్యవసాయ ఏఈఓ ఎం.ఆదిలక్ష్మి, ఎంపీఈఓలు చవలం కృష్ణ, డి.మల్లేశ్వరి జంగారెడ్డిగూడెంలో ఏడీఏ కార్యాలయానికి వచ్చారు. ఇక్కడ పని ముగించుకుని మోటార్‌సైకిల్‌పై జీలుగుమిల్లి వెళుతున్నారు. పట్టెన్నపాలెం సమీపంలో వీరు ప్రయాణిస్తున్న మోటారు సైకిల్, ఎదురుగా వస్తున్న తామా శ్రీను మోటారుసైకిల్ ఢీకొన్నాయి. దీంతో ఆదిలక్ష్మికి కాలు విరగ్గా మిగిలిన ముగ్గురు గాయపడ్డారు. క్షతగాత్రులను జంగారెడ్డిగూడెం ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తి మృతి

బుట్టాయగూడెం: ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన బుట్టాయగూడెం మండలం పులిరామన్నగూడెంలో సోమవారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. పులిరామన్నగూడెంకు చెందిన కుంజం బుచ్చిరాజు (40) అనే వ్యక్తి కన్నాపురం నుంచి ఇంటికి బైక్‌పై వెళుతుండగా ముంజులూరుకు చెందిన వ్యక్తి ద్విచక్ర వాహనంపై కన్నాపురం వైపుగా వస్తూ బుచ్చిరాజును ఢీకొట్టాడు. దీంతో బుచ్చిరాజు తలకు బలమైన గాయమైంది. స్థానికులు 108 ద్వారా జంగారెడ్డిగూడెం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తేతలిలో ఘర్షణ

తణుకు: తణుకు మండలం తేతలి గ్రామంలో ఆదివారం రాత్రి ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. తణుకు రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పసుపులేటి సత్యనారాయణ, ఏసు వర్గం, వీరవల్లి ఈశ్వరరావు, వెంకన్న వర్గంతో ఘర్షణకు దిగడంతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా జరిగిన ఈ ఘర్షణలో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు చేసుకున్న ఫిర్యాదుల మేరకు ఎస్సై సీహెచ్‌వీ రమేష్ కేసులు నమోదు చేశారు.

వివాహిత బలవన్మరణం

- ఉరి వేసుకుని మృతి
- పెళ్లయిన ఆరు నెలలకే విషాదం



మృతురాలి భర్త కైలాష్



బాణావతు వర్ష మృతదేహం

చింతలపూడి: నూతన సంవత్సరం రోజు విషాదం చోటుచేసుకుంది. పెళ్లయిన ఆరు నెలలకే వివాహిత బలవన్మరణం చెందింది. టి.నరసాపురం మండలం బొర్రంపాలెం సిండికేట్ బ్యాంక్‌లో ఫీల్డ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న బాణావతు కైలాష్ భార్య వర్ష (21) చింతలపూడిలోని తన నివాసంలో అనుమానాస్పద స్థితిలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణలోని కామారెడ్డి జిల్లా కూనపురం మండలం బాన్సువాడ గ్రామానికి చెందిన కైలాష్ తన మేనమామ కుమార్తె వర్షను ప్రేమించి పెద్దల అనుమతితో ఆరు నెలల క్రితం వివాహం చేసుకున్నాడు. ఉద్యోగరీత్యా చింతలపూడి ఘంటావారివీధిలో ఒక అపార్ట్‌మెంట్‌లో తల్లి లలిత, భార్య వర్షతో నివాసం ఉంటూ బొర్రంపాలెం సిండికేట్ బ్యాంక్‌లో పనిచేస్తున్నాడు. సోమవారం ఉదయం వర్ష ఫ్యాన్‌కు ఉరివేసుకోవడంతో అత్త లలిత గమనించి చుట్టుపక్కల వారికి చెప్పి చింతలపూడి ప్రభుత్వాస్పత్రికి తీసుకువెళ్లారు. అప్పటికే వర్ష మృతిచెందినట్టు వైద్యులు చెప్పారు.

ప్రేమించి పెళ్లి చేసుకున్నాం

భార్య మృతిపై భర్త కైలాష్ మాట్లాడుతూ వర్షను తాను ప్రేమించి పెళ్లి చేసుకున్నానని, తమ మధ్య ఎలాంటి గొడవలు లేవని అన్నారు. ఉదయం వర్ష న్యూఇయర్ శుభాకాంక్షలు కూడా చెప్పిందన్నారు. కొద్దికాలంగా వర్ష మూర్ఛ వ్యాధితో బాధపడుతుందని, ఆస్పత్రిలో వైద్యం చేయించాలని అనుకుంటున్న సమయంలో ఇలా చేసుకుందని బోరుమన్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల వారిని విచారించారు. ఆస్పత్రిలో వర్ష మృతదేహాన్ని పరిశీలించి శవపంచనామా అనంతరం పోస్టుమార్టంకు తరలిస్తున్నట్టు ఎస్సై సీహెచ్ వెంకటేశ్వరరావు చెప్పారు. మృతురాలి తల్లిదండ్రులకు సమాచారం అందించామని, వారు వచ్చిన తర్వాత మరిన్ని వివరాలు సేకరించాల్సి ఉందన్నారు. అనుమానాస్పద మృతిగా కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పేర్కొన్నారు.

న్యూ ఇయర్ వేడుకల్లో అపశృతి

- చెట్టును బైక్ ఢీకొని యువకుడి దుర్మరణం
- మరో ముగ్గురికి తీవ్రగాయాలు



పవన్‌కుమార్ మృతదేహం

నల్లజర్ల: నూతన సంవత్సర వేడుకల్లో అపశృతి చోటుచేసుకుంది. నల్లజర్ల మండలం సుభద్రపాలెంకు చెందిన ఉన్నమట్ల పవన్‌కుమార్ (18) అతని స్నేహితులు సునిల్, సుబ్రహ్మణ్యం, చందు ఆదివారం రాత్రి బైక్‌పై కొయ్యలగూడెం నుంచి పోతవరం వెళుతుండగా షుగర్ ఫ్యాక్టరీ సమీపంలో బైక్ అదుపుతప్పి కుడివైపునకు దూసుకుపోయింది. బైక్ చెట్టును ఢీకొని పవన్‌కుమార్ అక్కడికక్కడే మృతిచెందగా మిగిలిన ముగ్గురూ తీవ్రగాయాలతో తాడేపల్లిగూడెం మదర్ వన్నినీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. నల్లజర్ల ఏఎస్సై సోమరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అత్యుత్సాహం మింగేసింది

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా బైక్ సైలెన్సర్ ఊడదీసి పవన్‌కుమార్ రౌండ్లు కొడుతూ ప్రదర్శించిన అత్యుత్సాహం ప్రాణాలు బలితీసుకుంది. సుభద్రపాలెంకు చెందిన ఉన్నమట్ల వెంకట నాగేశ్వరరావు, నర్సమ్మకు ఇద్దరు ఆడ పిల్లల తర్వాత మగ సంతానం పవన్‌కుమార్. కూలి పనులు చేసుకుంటూ నాగేశ్వరరావు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కుటుంబానికి చేదోడువాదోడుగా ఉంటాడనుకున్న పవన్‌కుమార్ దుర్మరణం పాలవడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

భవిష్యం

మేషం: రహస్య విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఆర్థిక ప్రగతి. కొన్ని సమస్యలు తీరతాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు హోదాలు.

వృషభం: పనుల్లో స్వల్ప ఆటంకాలు. వృథా ఖర్చులు. కుటుంబసభ్యులతో మాట పట్టింపులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు.



మిథునం: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు చిక్కుల నుంచి విముక్తి.

కర్కాటకం: శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. మిత్రులతో కలహాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఊహించని మార్పులు.

సింహం: కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. విందువినోదాలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కన్య: ఆర్థిక లావాదేవీలు సంతృప్తినిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. భూ వివాదాలు పరిష్కారం. సంఘంలో గౌరవం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

తుల: వ్యవహారాలలో అవాంతరాలు. వ్యయప్రయాసలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ కలిగించవచ్చు.

వృశ్చికం: అనుకోని ప్రయాణాలు. కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతగా అనుకూలించదు. వ్యాపారాలలో లాభాలు సామాన్యమే. ఉద్యోగులకు పనిభారం.

ధనుస్సు: నూతన వ్యక్తులు పరిచయం. శుభవార్తలు అందుకుంటారు. ఆర్థికాభివృద్ధి. ముఖ్య నిర్ణయాలు. కార్యజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో కొత్త ఆశలు.

మకరం: రుణ ఒత్తిడులు తొలగుతాయి. ఆప్తుల సలహాలు స్వీకరిస్తారు. భూములు, వాహనాలు కొంటారు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కుంభం: వ్యవహారాలు ముందుకు సాగవు. ఆర్థిక ఇబ్బందులు. మిత్రులు, కుటుంబ సభ్యులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు.

మీనం: వ్యయప్రయాసలు. బంధు వర్గంతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

మీ బైక్ మైలేజ్ పెంచుకోండిలా..

నిడమర్రు :

కొత్త సంవత్సరం వేళ కొత్త బైక్‌లు కొనే ముందు డీలర్ల వద్ద బారులు తీరుతున్నారు. పాత స్టాక్ పంపించేందుకు కంపెనీలు ఆకర్షణీమయైన ఆఫర్లతో అకుట్టుకుంటున్నాయి. అయితే మొదటగా సగటు భారతీయుడు మైలేజ్ ఎక్కువ వచ్చే వాహనాలవైపు దృష్టి పెడతారు. ఇండియన్ టూ వీలర్ మార్కెట్‌లో ఇప్పటికీ మైలేజ్ ఆధారంగానే అధిక బైకులు అమ్ముడుపోతున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. కంపెనీ నిర్దేశించిన మైలేజ్ రావాలంటే ఆ వాహన నిర్వహణపై ఆధారపడి ఉంటుందని బువ్వనపల్లిలోని గణేష్ హీరో షోరూం సీనియర్ మెకానిక్ అప్పికొండ అప్పారావు చెబుతున్నారు. మైలేజ్ పెంచుకునేందుకు కొన్ని చిట్కాలు ఆయన వివరించారు.

స్థిరమైన వేగంతో నడపడం..

ద్విచక్ర వాహనాన్ని స్థిరవేగంతో నడపాలి. ఇలా నడపడం ద్వారా ఇంజన్‌కు సమంగా ఇంధనం అందుతుంది. తద్వారా ఫ్యూయల్ లాస్ జరగకుండా ప్రతి చుక్క వినియోగంలోకి వస్తుంది. దీంతో మైలేజ్ పెరుగుతుంది.

టైర్ల నిర్వహణ..

బైక్ మైలేజ్ ఇంజన్ నిర్వహణతోపాటు, టైర్ల వినియోగంపైనా ఆధారపడి ఉంటుంది. టైర్లలోని గాలిని సరిగా నింపడం ద్వారా మైలేజ్ పెంచుకోవచ్చు. గాలిని అధికంగా నింపితే టైర్లు అరిగిపోతాయి. అలాగే తక్కువగా నింపితే దాని ప్రభావం మైలేజ్ తగ్గిపోవడంతోపాటు టైర్లు దెబ్బతింటాయి.

చైన్ టైట్ సరిగ్గా ఉందో లేదో..

చైన్ నిర్వహణ కూడా బైక్ మైలేజ్ మీద ప్రభావం చూపుతుంది. చైన్ అడ్జెస్ట్‌మెంట్ ద్వారా చైన్‌ను టైట్/లూజ్ చేసుకోవచ్చు. చైన్ చాలా వదులుగా ఉంటే, ఇంజన్ ఉత్పత్తి చేసే పవర్ లాస్ అవుతుంది.



సీనియర్ మెకానిక్ అప్పికొండ అప్పారావు

క్రమం తప్పకుండా సర్వీసింగ్..

సమయాభావం వల్ల చాలా మంది సర్వీసింగ్ చేయించాల్సి వచ్చినప్పుడు వాయిదా వేస్తుంటారు. సర్వీసింగ్ చేయించకపోయినా బండి నడుస్తుందిలే అని ధీమా, అయితే క్రమం తప్పకుండా సమయానికి సర్వీసింగ్ చేయిస్తేనే మంచి మైలేజ్ సాధ్యమవుతుంది.

డ్రైవింగ్‌లో చేయకూడనవి..

క్లచ్ అదేపనిగా ప్రెస్ చేయకూడదు. బైకు డ్రైవ్ చేస్తున్నప్పుడు క్లచ్ ప్రెస్ చేసి ఉంచకండి. దీంతో ఇంజన్ నుంచి వచ్చే శక్తి చక్రాలకు పూర్తిగా అందకుండా క్లచ్ వద్దే వృధా అవుతుంది. గేర్ మార్చాల్సి వచ్చినప్పుడు, ట్రాఫిక్‌లో ఉన్నప్పుడు రైడింగ్‌లో తప్పనిసరి అయితేనే క్లచ్ వినియోగించండి.

- తక్కువ గేర్‌లో ఉన్నప్పుడు పెట్రోల్ అధికంగా ఖర్చవుతుంది. ఎక్కువ గేర్‌లో ఉన్నప్పుడు పెట్రోల్ వినియోగం తక్కువగా ఉంటుంది. కాబట్టి తొలి రెండు గేర్లలో బైక్‌ను ఎక్కువ దూరం పాటు నడిపే అలవాటు మానుకోండి.
- వేసవి కాలంలో ఎండలో బైక్ పార్క్ చేయడం ద్వారా పెట్రోల్ అవిరైపోతుంది. దీంతో ట్యాంకులో నింపిన పెట్రోల్‌కు తగ్గ మైలేజ్ రావడం కష్టమవుతుంది. కాబట్టి సెల్లార్లు/నీడపట్టున పార్క్ చేయండి.



- టాప్ గేర్‌లో ఉన్నప్పుడు కూడా చాలామంది బ్రేక్ పెడల్‌ను ప్రెస్ చేసి ఉంచి నడుపుతూ ఉంటారు. అలా చేయడం ద్వారా బైక్ వేగం తగ్గిపోవడం కాకుండా, ఇంజన్ పవర్ వృధా అవుతుంది. దీంతో మైలేజ్ తగ్గిపోతుంది.
- సిటీలో రైడింగ్ చేస్తున్నపుడు ఇంజన్ రన్నింగ్‌లో ఉన్నప్పుడు, అనవసరపు యాక్సిలరేట్ చేస్తుంటారు. దీనివల్ల మైలేజ్ తగ్గుతుంది. సిగ్నల్స్/రైల్వే గేట్‌ల వద్ద 30 సెకన్ల కన్నా ఎక్కువ సేపు వేచి ఉండాల్సి వస్తే ఇంజన్ ఆఫ్ చేయడం ఉత్తమం.
- ఇంజన్‌లోకి పెట్రోల్, గాలి మిశ్రమం కార్బొరేటర్ ద్వారా నిరంతరం వెళుతూ ఉంటుంది. పరిశుభ్రమైన గాలి ఉంటేనే బైక్ మంచి మైలేజ్ ఇస్తుంది. ఇందుకోసం ప్రతి బైక్‌లో ఎయిర్ ఫిల్టర్ ఉన్న ప్రదేశాన్ని మూసివేయకండి. దుమ్ముతో నిండి ఉన్న ఎయిర్ ఫిల్టర్‌ను ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తూ ఉండండి.
- ఇంజన్‌లో పెట్రోల్ నిరంతరం మండుతూ ఉండటం ద్వారా ఇంజన్ అధిక వేడిని కలిగి ఉంటుంది. ఈ వేడిని తగ్గించడానికి బైకుల తయారీ సంస్థలు ప్రత్యేకంగా గాలి ఇంజన్ మీదకు వీచే విధంగా బైకును డిజైన్ చేస్తారు. అయితే చాలామంది బైక్ ప్రేమికులు తమ బైకులకు మోడిఫికేషన్స్ చేయించుకునే క్రమంలో ఇంజన్ మొత్తాన్ని కప్పేస్తారు. దీంతో ఇంజన్ వేడి పెరిగి ఆశించిన మైలేజ్ రాదు.
- కొన్ని గుర్తింపు పొందిన మెకానిక్ సెంటర్లు ఇంజన్‌కు మైలేజ్ టెస్ట్ నిర్వహిస్తారు. ఈ టెస్టులో బైక్ మైలేజ్ వివరాలు, మైలేజ్ రాకపోవడానికి గల కారణాలు తెలుసుకోవచ్చు.

ధరలు

చేపలు (భీమవరం) (కేజీ రూ.)

శీలావతి–105 కట్ల–105

వనామీ రొయ్యలు (భీమవరం)

30 కౌంటు 430, 40 కౌంటు 375
50 కౌంటు 345, 60 కౌంటు 315
70 కౌంటు 300, 80 కౌంటు 280
90 కౌంటు 260, 100 కౌంటు 240

నిమ్మకాయలు (ఏలూరు)

గరిష్టం : 1400 కనిష్టం : 800
సగటు : 1000

ఏలూరు వాతావరణం

గరిష్టం : 29.7 | కనిష్టం : 22.1

నేడు : ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. తేమ వాతావరణంతో పగలు ఆహ్లాదకరం. రాత్రి ఆకాశం నిర్మలం
గరిష్టం 30 డి.సె. కనిష్టం 20 డి.సె.

రేపు: పిల్ల గాలులు వీస్తాయి. ఆకాశం పాక్షికంగా మేఘావృతం. తేమ వాతావరణంతో పగలు ఆహ్లాదం. రాత్రి ఆకాశం నిర్మలం.
గరిష్టం 30 డి.సె. కనిష్టం 19 డి.సె.

గురువారం : పిల్ల గాలులు వీస్తాయి. పాక్షికంగా మేఘావృతం. తేమ వాతావరణంతో పగలు ఆహ్లాదం. రాత్రి ఆకాశం నిర్మలం.
గరిష్టం 31 డి.సె. కనిష్టం 18 డి.సె.

తిరుమల సమాచారం



తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 19 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన

రైల్వే సమాచారం

భీమవరం జంక్షన్ నుంచి విజయవాడకు

57218	ప్యాసింజర్	మాచర్ల–భీమవరం	డైలీ	14.40	----
77204	ప్యాసింజర్	గుడివాడ–నరసాపురం	డైలీ	17.50	17.55
77232	ప్యాసింజర్	భీమవరం – గుడివాడ	డైలీ	----	05.25
57282	ప్యాసింజర్	నరసాపురం – గుంటూరు	డైలీ	07.05	07.10
77203	ప్యాసింజర్	నరసాపురం – గుడివాడ	డైలీ	08.50	08.55
57298	ప్యాసింజర్	నరసాపురం – గుంటూరు	డైలీ	13.40	13.45
57280	ప్యాసింజర్	భీమవరం – గుడివాడ	డైలీ	----	15.40
77205	ప్యాసింజర్	నరసాపురం – భీమవరం	డైలీ	16.50	16.55
17404	ఎక్స్‌ప్రెస్	నరసాపురం – తిరుపతి	డైలీ	18.15	18.20
17255	ఎక్స్‌ప్రెస్	నరసాపురం – హైదరాబాద్	డైలీ	19.45	19.50
77206	ప్యాసింజర్	భీమవరం – విజయవాడ	డైలీ	----	21.15

భీమవరం జంక్షన్ నుంచి నిడదవోలు వైపునకు

57264	ప్యాసింజర్	నరసాపురం – విశాఖపట్న	డైలీ	00.10	00.40
57262	ప్యాసింజర్	నిడదవోలు – భీమవరం	డైలీ	08.55	----
77238	ప్యాసింజర్	రాజమండ్రి– భీమవరం	డైలీ	14.35	----
77240	ప్యాసింజర్	నిడదవోలు – భీమవరం	డైలీ	19.50	----
57279	ప్యాసింజర్	గుడివాడ –నరసాపురం	డైలీ	20.45	20.50
57281	ప్యాసింజర్	గుంటూరు – నరసాపురం	డైలీ	21.32	21.35
77241	ప్యాసింజర్	నిడదవోలు – భీమవరం	డైలీ	23.15	----
57229	ప్యాసింజర్	మచిలీపట్నం–నరసాపురం–విశాఖపట్నం	డైలీ	00.15	00.35
57263	ప్యాసింజర్	నరసాపురం – నిడదవోలు	డైలీ	05.10	05.20
77237	ప్యాసింజర్	భీమవరం – రాజమండ్రి	డైలీ	----	07.30
17241	ఎక్స్‌ప్రెస్	నరసాపురం – విశాఖపట్నం	డైలీ	10.55	11.00
57259	ప్యాసింజర్	భీమవరం – రాజమండ్రి	డైలీ	----	14.45
77239	ప్యాసింజర్	భీమవరం– నిడదవోలు	డైలీ	----	15.50
77243	ప్యాసింజర్	భీమవరం టౌన్–నిడదవోలు	డైలీ	17.25	17.55
77241	ప్యాసింజర్	నరసాపురం – రాజమండ్రి	డైలీ	20.45	20.50

భీమవరం జంక్షన్ నుంచి నరసాపురం వైపునకు

57230	ప్యాసింజర్	విశాఖ–నరసాపురం–మచిలీపట్నం	డైలీ	03.05	03.50
57265	ప్యాసింజర్	విశాఖపట్నం–నరసాపురం	డైలీ	----	03.50
17403	ఎక్స్‌ప్రెస్	తిరుపతి–నరసాపురం	డైలీ	05.11	05.12
77202	ప్యాసింజర్	గుడివాడ–నరసాపురం	డైలీ	06.15	06.20
77242	ప్యాసింజర్	రాజమండ్రి–భీమవరం	డైలీ	07.10	----
17256	ఎక్స్‌ప్రెస్	హైదరాబాద్–నరసాపురం	డైలీ	07.05	07.10
57260	ప్యాసింజర్	రాజమండ్రి–నరసాపురం	డైలీ	10.25	10.30
77231	ప్యాసింజర్	విజయవాడ–భీమవరం	డైలీ	11.00	----
77233	ప్యాసింజర్	భీమవరం–నరసాపురం	డైలీ	----	11.20
17242	ఎక్స్‌ప్రెస్	విశాఖపట్నం–నరసాపురం	డైలీ	13.38	13.41
77204	ప్యాసింజర్	గుడివాడ–నరసాపురం	డైలీ	17.50	17.55

బుల్లితెర

W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్ ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్

ఉ.09.30 యువత
మ.12.00 లక్ష్మీకళ్యాణం
మ.03.00 స్వయంకృషి
సా.06.00 నిన్నే ప్రేమిస్తా
రా.09.00 కుబేరులు




హెచ్‌బీవో

ఉ.07.54 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.11.52 300
సా.04.08 కుంగ్‌ఫు పాండా 2
సా.05.46 వార్ డాగ్స్
రా.07.44 ద డిక్టేటర్



మా మూవీస్

ఉ.09.00 ఆహా
మ.12.00 పెళ్లిసందడి
మ.03.00 గౌరవం
సా.06.00 చూడాలనివుంది
రా.09.00 రంగం



మూవీస్ నౌ

ఉ.08.55 ఫైనల్ డెస్టినేషన్ 3
ఉ.10.45 ద అవెంజర్స్
మ.03.40 ఎంటర్ ద డ్రాగన్
సా.05.25 రాత్ ఆఫ్ ద టైటన్స్
రా.09.00 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్



స్టార్ మూవీస్

ఉ.06.27 చైనీస్ జోడియాక్
ఉ.08.45 బేబీస్ డే ఔట్
సా.05.56 స్పైడర్ మ్యాన్ 3
రా.09.00 టామ్ యమ్ గూంగ్ 2
రా.11.11 ద డే ఆఫ్టర్ టుమారో



జీ సినిమా

ఉ.04.45 మౌసమ్
ఉ.07.54 మస్తీ ఎక్స్‌ప్రెస్
మ.12.02 ఎన్‌కౌంటర్ శంకర్
మ.02.45 బర్సాత్
సా.05.43 వెల్కమ్



బంగారం (10 గ్రాములు) (నరసాపురం)

24 క్యారెట్లు రూ. 29,880
22 క్యారెట్లు రూ. 27,980
వెండి(కిలో) రూ. 38,815

కొబ్బరి (పాలకొల్లు) (వెయ్యింటికి)

పాతకాయ రూ. 11,000
కొత్తకాయ రూ. 9,600



తీరని నగదు కష్టాలు

పెనుగొండ: పెద్ద నోట్లు రద్దు చేసి ఏడాది దాటినా నగదు కష్టాలు తప్పడం లేదు. ఏటీఎంలు ఎపుడూ మూత పడే ఉంటున్నాయి. దీంతో వినియోగదారుల కష్టాలు అంతాఇంతా కాదు. బ్యాంకుల్లోనూ నగదు లేదంటూ సమాదానం, ఏటీఎంల్లో నో క్యాష్ అంటూ బోర్డులు వేలాడుతున్నాయి. కొత్త సంవత్సరం ప్రారంభం వేళ నగదు లభ్యం కాక ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. రెండు రోజులుగా పెనుగొండలో అన్ని ఏటీఎంలు మూతపడే ఉన్నాయి. పెనుగొండలో 5 , వడలిలో ఒకటి, సిద్ధాంతంలో 3 ఏటీఎంలు ఉన్నాయి. ఇవన్నీ ఎపుడూ మూతపడే ఉంటున్నాయి. పెద్దనోట్ల రద్దు ప్రకటన తరువాత అడపాదడపా తప్ప ఏటీఎంలు ఎపుడూ పూర్తిస్థాయిలో ఖాతాదారులకు ఉపయోగపడిన దాఖలాలు లేవు. మధ్యమధ్యలో నగదు లభ్యత ఉన్నా గంటలోనే ఖాళీ అయిపోతున్నాయి. బ్యాంకులకు వెళ్తే నగదు కొరత అంటూ కొన్ని బ్యాంకుల్లో నగదు చెల్లింపులు నిరాకరిస్తుంటే, కొన్ని బ్యాంకుల్లో విత్ డ్రా పరిమితి రూ.5 వేలు పెట్టారు. నగదు డ్రా చేసుకునేందుకు బ్యాంకుల్లో క్యూల్లో నిలబడాల్సి వస్తోంది. మండలంలోని మొత్తం 9 ఏటీఎంల్లో నగదు లేక పూర్తి స్థాయిలో మూతపడే ఉంటున్నాయి. దీంతో ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. రైతులు, కూలీలు, వ్యాపారులకే కాకుండా ఉద్యోగస్తులకు కనీస ఖర్చుల కోసం ఏటీఎంలనే వినియోగిస్తుంటారు. ఎక్కడా నగదు లేక డ్యూటీ సమయంలో బ్యాంకుకు వెళ్లలేక, వెళ్లినా క్యూ లైన్లలో నిలబడే పరిస్థితి లేక సతమతం అవుతున్నారు. ఏటీఎంల్లో ఎపుడు నగదు ఉంటుందో ఎపుడు ఉండదో తెలియని పరిస్థితి ఏర్పడుతోంది. నగదు పెట్టినా క్షణాల్లో నిండుకుంటోంది. దీంతో బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తోందంటూ ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త సంవత్సరం ప్రారంభం రోజు సోమవారం ప్రజలు ఏటీఎంల చుట్టూ ప్రదక్షిణలు చేసినా ఫలితం లేకపోయింది. బ్యాంకుల వద్దకు వెళ్లినా నగదు చెల్లింపులు లేక తీవ్ర నిరాశకు గురయ్యారు. బ్యాంకుల అధికారులు ఇప్పటికైనా స్పందించి ఖాతాదారుల కష్టాలు తీర్చడానికి ఏటీఎంల్లో నగదు నిల్వలు అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



మూతపడి ఉన్న పెనుగొండలోని ఎస్బీఐ ఏటీఎం

చింతగింజలవారి వీధిలో నేడు రచ్చబండ

పెనుగొండ: వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో మంగళవారం పెనుగొండ చింతగింజలవారి వీధిలో గడపగడపకూ వైఎస్సార్, రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు పార్టీ మండల కన్వీనర్ దంపనబోయిన బాబూరావు, పట్టణ అధ్యక్షుడు తిరుపతి వెంకటేశ్వరరావు పెదకాపు తెలిపారు. నియోజకవర్గ కన్వీనర్ కవురు శ్రీనివాసు ఆధ్వర్యంలో సాయంత్రం 4 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేటి నుంచి జన్మభూమి

పెనుగొండ: పెనుగొండ మండలంలో మంగళవారం నుంచి జనవరి 11 వరకూ జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ డీవీఎస్ పద్మిని తెలిపారు. ఆమె విలేకర్లతో మాట్లాడుతూ జన్మభూమి సభలకు మంత్రి పితాని సత్యనారాయణ హాజరవుతారని చెప్పారు. సభలు ఉదయం 9 గంటల నుంచి ప్రారంభం అవుతాయని వివరించారు. మంగళవారం దొంగరావిపాలెం, సిద్ధాంతం, రామన్నపాలెంలో నిర్వహించే సభలో మంత్రి పితాని సత్యనారాయణ మధ్యాహ్నం 2 గంటల నుంచి హాజరవుతారన్నారు. 5న దేవ, మునమర్రు, కొఠాలపర్రుల్లో నిర్వహించే సభల్లో ఆయన సాయంత్రం 6గంటల నుంచి పాల్గొంటారని, 7న ములపర్రు, ఇలపర్రు, నడిపూడి, చినమల్లంలో నిర్వహించే సభలకు మధ్యాహ్నం 2 గంటల నుంచి పాల్గొంటారన్నారు. 9న వడలి, వెంకట్రామపురంలో సభలకు సాయంత్రం 6 గంటల నుంచి హాజరవుతారని, 11న పెనుగొండ, తామరాడలో నిర్వహించే సభలకు మధ్యాహ్నం 2 గంటల నుంచి మంత్రి పితాని పాల్గొంటారన్నారు. జన్మభూమి సభల్లో కుటుంబ వికాసం, సామాజిక వికాసంకు ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు. ఆరోగ్య, పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తారన్నారు.

వైభవంగా నూతన సంవత్సర వేడుకలు

పోడూరు : మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు సోమవారం వైభవంగా జరిగాయి. ప్రజాప్రతినిధుల నివాసాలు, ప్రభుత్వ కార్యాలయాలు నూతన సంవత్సర వేడుకలతో సందడిగా కనిపించాయి. కొమ్ముచిక్కాలలో ఎంపీపీ గుంటూరి వాణి, వైఎస్సార్‌సీపీ నేత గుంటూరి పెద్దిరాజు దంపతులకు పార్టీ నాయకులు, ఎంపీటీసీ సభ్యులు, అభిమానులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ వాణి దంపతులు కేక్ కట్ చేశారు.

పోలీస్‌స్టేషన్‌లో..

పోడూరు పోలీస్‌స్టేషన్‌లో శ్రీ కనక దుర్గ, వాసవి స్వచ్ఛంద సేవాసంస్థ, పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఎస్సై కె.రామకృష్ణ కేక్ కట్ చేశారు. సేవా సంస్థ అధ్యక్షుడు బేతాళం సూర్యనారాయణ, మండల ఆర్య వైశ్యసంఘం అధ్యక్షుడు మండవల్లి దుర్గారావు, ఆర్య వైశ్య సంఘం నాయకులు, పోలీసు సిబ్బంది వేడుకల్లో పాల్గొన్నారు.



కొమ్ముచిక్కాలలో ఎంపీపీ గుంటూరి వాణి, పెద్దిరాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

వ్యాస రచనలో ‘దివ్య’మైన ప్రతిభ

పెనుమంత్ర: మాముడూరు జెడ్పీ హైస్కూల్‌లో ప్రస్తుతం పదోతరగతి చదువుతున్న పెచ్చెట్టి దివ్య పలు వ్యాచరచన పోటీల్లో మేటిగా నిలిచింది. ఆమెలోని ప్రతిభను గుర్తించిన పాఠశాల ఉపాధ్యాయ బృందం దివ్యను మరింత ప్రోత్సహించారు. దీంతో ఆమె ఇటీవల జాతీయ వినియోగదారుల వ్యవహారాలు, పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాస రచన పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానం సాధించింది. గత నెల 29న ఇదే అంశంపై జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని తృతీయ స్థానంలో నిలిచింది. ఈసందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి పత్తిపాటి పుల్లారావు, రాష్ట్ర కమిషనర్ కె.రాజశేఖర్ చేతుల మీదుగా దివ్య ప్రశంసాపత్రాన్ని, రూ.8000 నగదు బహుమతిని అందుకుంది. పాఠశాలకు వన్నె తెచ్చిన దివ్య, ఆమె గైడర్ టీచర్ పితాని హరిబాబును గ్రామస్తులతోపాటు, ఎంపీపీ కె.సరోజిని, జెడ్పీటీసీ సభ్యుడు సత్తి ఆదినారాయణరెడ్డి, ఎంఈఓ దిడ్ల శారదా జ్యోత్స్న, సర్పంచ్ కంకిపాటి లక్ష్మి, ఉపసర్పంచ్ బాబులు, ఎఎంసీ చైర్మన్ ఎన్.శాంతరాజు, ప్రధానోపాధ్యాయినిజె. సూర్యకుమారి, పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



మంత్రి ప్రతిపాటి పుల్లారావు నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న మాముడూరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని దివ్య

జన్మభూమిలో స్వల్ప మార్పు

ఆచంట: జన్మభూమి కార్యక్రమంలో స్వల్ప మార్పు చేసినట్టు ఎంపీడీఓ సంగాని వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. పెదమల్లం, కోడేరు, కొడమంచిలి, పెనుమంచిలి గ్రామాల్లో ఈనెల 4న నిర్వహించాల్సిన కార్యక్రమం 3వ తేదీకి మార్చినట్టు వివరించారు.

రంగవల్లులతో స్వాగతం

పెనుగొండ:: తెలుగు లోగిళ్లు ముగ్గులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికాయి. సంక్రాంతి నెల (ధనుర్మాసం)లో వచ్చే కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని గ్రామాల్లో 2018కి స్వాగతం పలుకుతూ ముగ్గులకు రంగులద్దారు. మహిళలు పోటీ పడి వాకిళ్లలో రంగవల్లులు తీర్చిదిద్దారు. ఆదివారం అర్ధరాత్రి వరకూ ముగ్గుల పెడుతూనే ఉన్నారు. అర్ధరాత్రి 12 గంటలకు ముగ్గులు పెడుతూనే నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు.



ఇలపర్రు కొత్తకాలనీలో ఆకట్టుకున్న న్యూఇయర్ ముగ్గు

అపార్ట్‌మెంట్‌ల్లోనూ ముగ్గుల సందడి

పెనుగొండకు అపార్ట్‌మెంట్ల కల్చర్ పాకడంతో రంగు రంగుల ముగ్గులు అపార్ట్‌మెంట్ల కారిడార్‌లకు అందాన్నిచ్చాయి. టైల్స్ కారిడార్‌లోనే రంగులతో ముగ్గులద్దారు. దీంతో అపార్ట్‌మెంట్లు చూడముచ్చటగా తయారయ్యాయి

కొత్త సంవత్సరం.. ప్రత్యేక ఆరాధనలు

పోడూరు: నూతన సంవత్సరం సందర్భంగా మండల వ్యాప్తంగా ప్రార్థనాలయాల్లో సోమవారం ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. కవిటంలో ఫిలదెల్ఫియా బైబిల్ ఇనిస్టిట్యూట్‌లో వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.భాస్కరరెడ్డి, డైరెక్టర్ టీఎస్ఆర్ ప్రసాదరెడ్డి సందేశాన్నిచ్చారు. ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పోడూరులోని నూతన యెరూషలేము మందిరంలో రుద్రరాజు శ్రీనివాసరాజు ప్రత్యేక సందేశాన్నిచ్చారు. గుమ్మలూరు ఐపీసీ చర్చిలో పాస్టర్ జె.సాల్మన్‌రాజు ప్రసంగించారు. జిన్నూరు లూథరన్ చర్చిలో సీఆర్‌కే ప్రసాద్, వద్దిపర్రు లూథరన్ చర్చిలో పేరిష్ పాస్టర్ టి.మోజెస్ సందేశాన్నిచ్చారు.ఆనందరావుపేట లూథరన్ చర్చిలో ప్రత్యేక ఆరాధన నిర్వహించారు.

సాక్షి క్లాసిఫైడ్స్



■ Inter/Degree One Sitting Direct 10th, B.E, B.Tech, M.C.A, M.B.A, B.Ed, M.Ed, B.A, B.Com, Diploma & PG. Cont : 8184804474, 9703811166 . [P- 145]



WANTED LANDS

■ స్థలములు కావలెను. Wanted Lands సం౹౹ 7060155247, 8449459755 [G-607]

PLOT FOR SALE

■ రాజధానిలో 200అ౹౹ సీడ్ యాక్సెస్ రోడ్‌ను ఆనుకొని పెద మద్దూరు నందు CRDA అప్రూవల్‌తో అతి తక్కువ ధరలో సులభ వాయిదాలలో ప్లాట్లుమార్కెటింగ్‌సిబ్బందికావలెను9397600348 [G-633]



GOLD FINANCE

■ బ్యాంకుల/ప్రైవేట్ సంస్థల నుండి అన్ని రకాల లోన్స్ మరియు గోల్డ్ లోన్స్ 2 రోజుల్లో ఇప్పించబడును. సం౹౹ 7060175010, 7060156940 [C-885023]

■ Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 98852 29347 [B-6125]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 79936 35688 [B-544]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6124]

■ బ్యాంకుల లోను ప్రైవేటు సంస్థలలోను తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్ నో చార్జెస్. సంప్ర: 8790624566 [C-884000]

బరువు తగ్గబడును.

■ రూ.3999కి 5 కేజీలు వరకు బరువు తగ్గించుకోండి రిజిస్ట్రేషన్ మీద 10000 విలువగల బ్యూటీ సర్వీసెస్ ఉచితంగా పొందండి గమనిక ఈ ఆఫర్ కేవలం కలర్స్ భీమవరంలో జనవరి 5 వరకు మాత్రమే వివరములకు. సంప్రదించండి : 9542222000. [P-1486

WEIGHT LOSS

■ 5 వారాలలో డైట్ లేకుండా 8–10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923767. [HA-15094]



■ తణుకులో ఉదయం నుండి సాయంత్రం వరకు ఇంటి పనిచేయుటకు ఆడపనిమనిషి కావలెను. జీతం రూ.6,000/– ఆశక్తి గల వారు సంప్ర౹౹ 9948059333. [P-883298]

■ రెడ్‌రోజ్ ఇ౹౹మీ౹౹ స్కూల్ పెరవలి 3rd - 10th ఇంగ్లీష్ మీడియం క్లాసులకు హిందీ, ఇంగ్లీష్, మ్యాథ్స్, N.S. భోదించుటకు టీచర్స్ కావలెను. సంప్ర౹౹99634 62474. [P-883294]

■ నిడదవోలులోని మానసిక వికలాంగుల పాఠశాలలో పనిచేయుటకు వార్డెన్స్ (స్త్రీలు) టీచర్స్, ఆయాలు అడ్మినిస్ట్రేటర్ కావలెను. సంప్ర : 94933 08199, 6281704979. [P- 5348]

■ Wanted Audit Staff to work in CA office Bhimavaram, B.Com with Computer Knowledge. Ph : 9963711123. 9959222150 email : raoandsharma@gmail.com [P-883363]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286317, 7097286312. [H-695926]

■ 7th - డిగ్రీ పాస్/ఫెయిల్ అయి ఖాళీగా వున్న 39 మంది స్త్రీ/పు కావలెను. జీ౹౹ 10 వేలు + DA 4200 + రూం ఫ్రీ, 29 సం౹౹లోపు వారు సంప్ర: సింధూ ప్రమోషన్స్, బుద్ధా పార్క్ దగ్గర, ఏలూరు . 97001 86006. [L-700549]

■ గన్నవరం, రేణిగుంట, విశాఖపట్నం, రాజమండ్రి, HYDలో పనిచేయుటకు లోడింగ్ సూ౹౹వైజర్స్–64, హౌస్‌కీపింగ్ సూ౹౹వైజర్స్–52, ట్రాలి సూ౹౹వైజర్స్–48, లోడర్స్ స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age:18-35, Q: 7th- డిగ్రీ రూం+మీల్స్ ఫ్రీ. 95423 73962, 95423 27384 [G-551]

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



పాడి-పంట

టమాటా పంటపై తెగుళ్ల దాడి

సస్యరక్షణతో మేలు

పెరవలి:

జిల్లాలో టమాటా పంట 800 హెక్టార్లలో సాగు జరుగుతోంది. వాతావరణంలో తేమ శాతం, మంచు ప్రభావం వలన పంటపై తెగుళ్ల దాడి ఎక్కువగా ఉంది. ముఖ్యంగా కాయ తొలుచు పురుగు, ఆకుమాడు తెగులు (ఎర్లీ బ్లైట్), వడ తెగులు (బ్యాక్టీరియల్ విల్ట్), టొబాకో మొజాయిక్ తెగుళ్ల ఆశించడంతో పంటలు పాడైపోతున్నాయి. ఈ తెగుళ్ల నివారణకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సస్యరక్షణ చర్యలు, ఎరువుల యాజమాన్యం గురించి తణుకు ఉద్యానవన అధికారిణి ఎస్.నీలిమ వివరించారు.



కానూరు అగ్రహారంలో టమాటా పంట, (అంతరచిత్రం) ఎస్ నీలిమ ఉద్యానవన అధికారిణి తణుకు

కాయతొలుచు పురుగు:
పంటపై ఈ పురుగు ఆశించినప్పుడు మొదటగా లేత ఆకులను, కొమ్మలను తిని వేస్తుంది. కాయలను ఆశించినప్పుడు రంధ్రాలు చేసి లోపలికి వెళ్లి తినివేస్తుంది. ఈ పురుగులను నివారించడానికి అంతర పంటలను వేయడంతో పాటు ట్రైకోగ్రామా బదలికలను ఎకరానికి 50 వేలు చొప్పున విడుదల చేయాలి. అలాగే లింగాకర్షణ బుట్టలను కూడా పెట్టాలి. ప్రొఫెనోఫాస్ 2 మిల్లీలీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే నివారించవచ్చు.

ఆకుమాడు తెగులు (ఎర్లీబ్‌లైట్):
ఈ తెగులు సోకిన మొక్కల ఆకుల మీద, కాండం మీద, కాయల మీద కూడా గోధుమ రంగు కలిగిన మచ్చలు ఏర్పడి ఆకులు మాడి ఎండిపోతాయి. ఈ తెగులు ఎక్కువగా మొక్క దశలో ఆశిస్తుంది. వాతావరణంలో తేమ శాతం అధికంగా ఉండి చల్లని వాతావరణంలో తెగులు ఉద్ధృతి అధికంగా ఉంటుంది. దీని నివారణకు మాంకోజెబ్ లేదా కాప్టాన్ 3 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

వడ తెగులు (బాక్టీరియల్ విల్ట్) :
ఈ తెగులు సోకిన మొక్కలు ఒడిలిపోతాయి. ఆకులు పసుపురంగుకి మారి రాలిపోతాయి. తెగులు సోకిన మొక్కలు చనిపోతాయి. దీని నివారణకు ఎలాంటి పురుగు మందులు వినియోగించినా ఉపయోగం ఉండదు.

టొబాకో మొజాయిక్ తెగులు (వైరస్ తెగులు):
ఈ తెగులు సోకిన మొక్కలు ఎదుగదల నిలిచిపోతుంది. ఆకులు ముడుచుకుని మొక్క గిడసబారి ఎండి పోతుంది. ఆకులు పెళుసుగా తయారై చిన్నవిగా మారిపోతాయి. ఈ తెగులు సోకిన మొక్కలను చేల నుంచి తొలగించి భూమిలో పాతడం కాని, కాల్చివేయడం కాని చేయాలి.

టమాటా స్పాటెడ్ విల్ట్ వైరస్ :
ఈ తెగులు సోకిన మొక్కల ఆకుల ఈనెలు గోధమ రంగుకి మారి ఆకు మీద పసుపు రంగు మచ్చలు ఏర్పడి మాడిపోతాయి. మొక్కలు గిడసబారి పూత, పిందె పట్టక ఎండిపోతాయి. ఈ తెగులు సోకిన మొక్కలను పీకి నాశనం చేయాలి. ఈ తెగులుకు కారకాలైన తామర పురుగులను నివారించడానికి డైమిథోయేట్ లేదా మిథైల్–ఒ–డెమటాన్ 2 మిల్లీ లీటర్లు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.





కాయతొలుచుపురుగు సోకిన టమాటా కాయ, టొబాకోమొజాయిక్ తెగులు సోకి ముడుచుకుపోతున్న ఆకులు

సమన్వయకర్తల నియామకానికి చర్యలు

కలెక్టర్ కాటంనేని భాస్కర్

ఏలూరు టౌన్ : జన్మభూమి–మా ఊరు కార్యక్రమం పర్యవేక్షణకు ప్రభుత్వం 15 మంది సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులకు సమన్వయకర్తలను నియమించాలని కలెక్టర్ కాటంనేని భాస్కర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కొవ్వూరు నియోజకవర్గానికి ఆర్అండ్ఆర్ స్పెషల్ కమిషనర్ జి.రేఖారాణి, నిడదవోలు మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కమిషనర్ హెచ్.అరుణ్‌కుమార్, ఆచంటకు విశ్రాంత ఐఈఎస్, ప్లానింగ్ బోర్డు సభ్యుడు డాక్టర్ బి.గంగయ్య, పాలకొల్లుకు యూత్ సర్వీసెస్ ప్రత్యేక కమిషనర్ కమల్ కిశోర్, నరసాపురానికి మునిసిపల్‌పరిపాలన శాఖ డైరెక్టర్ కె.కన్నబాబు, భీమవరానికి మైన్స్ కార్యదర్శి బి.శ్రీధర్, ఉండికి సర్వశిక్షాభియాన్ ఎస్పీడీ గుర్రాల శ్రీనివాసులు, తణుకుకు ఐసీఎస్, ఐఎఫ్ఎస్ కల్లోల్ బిస్వాస్, తాడేపల్లిగూడేనికి ఉద్యానవన శాఖ ఈఓ కార్యదర్శి చిరంజీవి చౌదరి, ఉంగుటూరుకు కార్మికశాఖ డైరెక్టర్ డి.వరప్రసాద్, దెందులూరుకు పంచాయతీరాజ్ స్పెషల్ డాక్టర్ ఎస్ఎస్ శ్రీధర్, గోపాలపురానికి కృష్ణాడెల్టా సీఓ వైఎస్ సుధాకర్, పోలవరం, కుక్కునూరు, వేలేరుపాడు మండలాలకు సీఆర్‌డీఏ స్పెషల్‌కమిషనర్ డాక్టర్ పి.సుబ్బారాఘవయ్య, చింతలపూడి చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ జేఎస్ఎన్ మూర్తిలను ప్రభుత్వం నియమించిందని కలెక్టరు చెప్పారు. జిల్లాలో జన్మభూమి– మాఊరు కార్యక్రమ పర్యవేక్షణకు ఆయా నియోజకవర్గాలకు నియమించిన వారందరికీ లైసాన్ ఆఫీసర్లను నియమించాలని, ఈ విషయంలో ఏ శాఖకు సంబంధించిన ప్రత్యేకాధికారికి ఆ శాఖకు సంబంధించి జిల్లాకు చెందిన వారిని నియమించాలని కలెక్టరు ఆదేశించారు.

రాట్నాలమ్మకు రూ.10,116 సమర్పణ



రాట్నాలమ్మకు విరాళం అందజేస్తున్న దాతలు

పెదవేగి రూరల్: పెదవేగి మండలం రాట్నాలకుంటలో వెలసిన రాట్నాలమ్మకు నూతన సంవత్సరం మొదటి రోజు సోమవారం ఏలూరు ఎన్ఆర్‌పేటకు చెందిన ఎల్.శ్రీనివాసనాయుడి కుటుంబం రూ.10,116 విరాళంగా అందించారు. వారికి దేవస్థాన సిబ్బంది అభినందనలు తెలిపారు.

వైకుంఠ స్వామికి పూజలు



మలకచర్లలో దున్నదూడపై వైకుంఠ స్వామి చిహ్నాలను దర్శించుకుంటున్న భక్తులు

దెందులూరు: మలకచర్లలో వైకుంఠ స్వామి దేవాలయ నిర్మాణానికి విశ్వహిందూ పరిషత్, తిరుమల తిరుపతి దేవస్థానం పరిశీలన చేస్తోందని రామారావుగూడెం మాజీ సర్పంచ్ పుల్లా శ్రీనివాసరావు అన్నారు. గ్రామంలోని వేంకటేశ్వరస్వామి వెంకన్న పొలంలో దున్న దూడపై స్వామివారి చిహ్నాలు, నామాలు, శంకుచక్రాలు, ఆదిశేషులను సోమవారం ఆయన సందర్శించి పూజలు చేశారు. గ్రామంలో మహిళా భక్తులు స్వామి వారి చిహ్నాలను చూసేందుకు తరలి వస్తున్నారు.

కాపులు అన్ని రంగాల్లో రాణించాలి

పెంటపాడు : కాపులు అన్ని రంగాల్లో రాణిం చాలని కాపు కార్పొరేషన్ డైరెక్టర్ యర్రా నవీన్ పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకొని ఆదివారం అర్ధరాత్రి జట్లపాలెంలో ఆయనను కాపు సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. స్థానిక కాపుల రామాలయం వ ద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో కాపులు వెనుకబడి ఉన్నారన్నారు. ప్రభుత్వం ఆ విషయాన్ని గుర్తించి వారి అభ్యున్నతికి పలు పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. విదేశీ విద్య, కుట్టుశిక్షణ, రుణాలు, తదితర పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాపు సంఘం ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. కుదుళ్ల సత్యనారాయణ, పెనుబోతుల బాలాజీ, గోళ్ల మురళీకృష్ణ, అక్షింతల శ్రీను, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పాశం బులిరమణారావు, టీడీపీ అధ్యక్షుడు వల్లేపల్లి గోపాలకృష్ణ, నాగమల్లేశ్వరరావు, సమయం దుర్గారావు, కుదుళ్ల నారాయణరావు పాల్గొన్నారు.

ప్రయోగం.. వసతులు మృగ్యం

- ఇంటర్ విద్యార్థులకు విషమ పరీక్షగా ప్రాక్టికల్స్
- పరిశోధనశాలల్లో రసాయనాలు కొరత
- జంబ్లింగ్‌తో విద్యార్థులపై ఒత్తిడి
- వచ్చేనెల 1 నుంచి ప్రాక్టికల్ పరీక్షలు


జువాలజీ ల్యాబ్‌లో పరికరాలు

ఏలూరు (ఆర్ఆర్ పేట) : ఇంటర్మీడియెట్ పరీక్షలు దగ్గరపడుతుండగా వాటిలో అతి ముఖ్యమైన ప్రాక్టికల్స్ విద్యార్థులకు విషమ పరీక్షగా పరిణమిస్తున్నాయి. జిల్లాలోని చాలా కళాశాలల్లో అవసరమైన మేరకు రసాయనాలు లేక విద్యార్థులకు ప్రాక్టికల్స్ నామమాత్రంగానే జరిగాయి. కొన్ని కళాశాలల్లో ల్యాబుల్లో సరైన సౌకర్యాలు లేక ఇతర కళాశాలలకు వెళ్లి ప్రాక్టికల్స్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. దీనికి తోడు జంబ్లింగ్ విధానంలో ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారని ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు ఆందోళన చెందుతున్నాయి.

ల్యాబుల్లో రసాయనాల లేమి

జిల్లాలో పలు ప్రభుత్వ కళాశాలలతో పాటు, ప్రైవేట్ కళాశాలల్లో కూడా ప్రాక్టికల్స్‌కు అవసరమైన రసాయనాలు అందుబాటులో లేవని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. కొన్ని కళాశాలల్లో పేరుకు పరిశోధన శాలలు ఉన్నా వాటిలో కనీస సౌకర్యాలు లేక ఇతర కాలేజీలకు వెళ్లి ప్రాక్టికల్స్ చేయాల్సి వస్తోందని వాపోతున్నారు. జువాలజీ, ఫిజిక్స్‌కు చెందిన ల్యాబుల్లో పాత పరికరాలే ఉండటంతో అవికూడా సరిగా పనిచేయక ప్రాక్టికల్స్‌లో సరైన ఫలితాలు రావడం లేదని విద్యార్థులు గుబులు చెందుతున్నారు.

సరైన ప్రయోగాలు చేయకుండానే..

జిల్లాలో 32,234 మంది ఇంటర్ విద్యార్థులు, 3,556 మంది ఒకేషనల్ విద్యార్థులు పలు కళాశాలల్లో చదువుకుంటున్నారు. వీరిలో సుమారు 25 వేల మంది ప్రయోగ పరీక్షలకు సరైన శిక్షణ లేకుండానే వెళ్లాల్సి వస్తోందని విద్యార్థి సంఘాల నాయకులు చెబుతున్నారు. ఫిబ్రవరి 1 నుంచి ఇంటర్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానుండగా 30 రోజుల వ్యవధిలో ప్రయోగ సిలబస్ ఎప్పటికి పూర్తిచేస్తారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

జిల్లాలో ఇంటర్ కళాశాలలు

ప్రభుత్వ	32
ఎయిడెడ్	14
సాంఘిక సంక్షేమ	09
గిరిజన సంక్షేమ	03
ప్రైవేట్	174
విద్యార్థులు	32,234
ఒకేషనల్ విద్యార్థులు	3,556

53 కేంద్రాల్లో నిర్వహణకు ప్రతిపాదనలు



జిల్లాలో ఇంటర్ ప్రయోగ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిచేస్తున్నాం. ప్రాక్టికల్స్‌కు 53 కళాశాలలను గుర్తించాం. వాటి వివరాలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. అయితే పరీక్షలు నిర్వహించడానికి ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల్లో ల్యాబులను పరిగణనలోకి తీసుకోలేదు.

– బి.ప్రభాకరరావు, ఆర్ఐఓ

ఒత్తిడిలో విద్యార్థులు



జంబ్లింగ్ విధానంలో ప్రయోగ పరీక్షలు నిర్వహిస్తున్న కారణంగా విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారు. గతేడాది నుంచి ఈ విధానంపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఇతర కళాశాలల్లో పరికరాలు, వాతావరణం అలవాటు లేక ప్రయోగాలు సరిగా చేయలేక విద్యార్థులకు మార్కులు తగ్గుతున్నాయి

– అన్నపనేని రవికుమార్, శ్రీ భారతి కళాశాల డైరెక్టర్, ఏలూరు

సౌకర్యాలు లేవు



జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేవు. కొన్ని కళాశాలల్లో తరగతి గదుల్లోనే ల్యాబులు నిర్వహిస్తున్నారు. మరికొన్ని చోట్ల స్టాఫ్ రూముల్లో ల్యాబులు నిర్వహిస్తుండటంతో విద్యార్థులు ప్రాక్టికల్స్‌లో ఏకాగ్రత చూపలేకపోతున్నారు. దీనిపై ఆందోళన చేసినా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం.

– కాకి నాని, జిల్లా అధ్యక్షుడు, పీడీఎస్‌యూ

వినూత్నం.. 80 ఏళ్ల సంప్రదాయం

- శెట్టిపేటలో రైలు ఆపి న్యూ ఇయర్ వేడుకలు
- ఏటా నిర్వహిస్తున్న వైఎంసీఏ యూత్ సభ్యులు


శెట్టిపేటలో ప్యాసింజర్ రైలుకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు


రైలు ఇంజిన్‌ను అలంకరించిన వైఎంసీఏ యూత్ సభ్యులు

నిడదవోలు రూరల్: నిడదవోలు మండలం శెట్టిపేట గ్రామస్తులు ఏటా నూతన సంవత్సర వేడుకలను వినూత్నంగా నిర్వహిస్తుంటారు. గ్రామంలో పాత క్రిస్టియన్ పేటకు చెందిన వైఎంసీఏ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో 80 ఏళ్లుగా జనవరి 1న నిడదవోలు–భీమవరం ప్యాసింజర్ రైలుకు ఘన స్వాగతం పలుకుతున్నారు. దీనిలో భాగంగా సోమవారం శెట్టిపేట రైల్వేగేటు వద్ద కొద్దిసేపు రైలును నిలుపుదల చేసి దాని ఇంజిన్‌కు అరటి బొంతలు, రంగుల జెండాలు కట్టి అలంకరించారు. ట్రైన్ డ్రైవర్లతో పాటు ప్రయాణికులకు స్వీట్లు, పండ్లు పంచి శుభాకాంక్షలు చెప్పారు. పూర్వం నుంచి ఏటా రైలులో న్యూయర్ వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, ఉత్సాహంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటామని యూత్ సభ్యులు, గ్రామస్తులు చెబుతున్నారు.

శేషాచల ప్రభ.. నూతన శోభ

చినతిరుపతికి పోటెత్తిన భక్తులు


చినవెంకన్న ఆలయ క్యూలైన్లలో భక్తుల రద్దీ


ద్విచక్ర వాహనాలతో నిండిన పార్కింగ్ ప్రాంతం

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల చినవెంకన్న ఆలయం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం భక్తులతో కిటకిటలాడింది. వేకువజాము నుంచే అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి శ్రీవారి దర్శనానికి బారులు తీరారు. కొత్త సంవత్సరం అంతా శుభదాయకంగా ఉండాలన్న ఉద్దేశంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యాత్రికులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయంలోని ప్రసాదాల కౌంటర్లు, దర్శనం క్యూలైన్లు, కేశఖండనశాల విభాగాలు భక్తులతో నిండిపోయాయి. పలువురు జంటలు స్వామివారి నిత్యకల్యాణం జరిపించారు. దర్శనానంతరం భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం వరకు రద్దీ కొనసాగింది.

గజలక్ష్మి సందడి

కొత్త సంవత్సరం వేళ గజలక్ష్మి ఆశీర్వచనం కోసం పలువురు భక్తులు ఆసక్తి చూపారు. తూర్పురాజగోపుర ప్రాంతంలోని అనివేటి మండపం వద్ద ప్రత్యేక అలంకరణలో ఉన్న గజలక్ష్మిని సందర్శించారు. దానికి పండ్లు, ఫలాలను అందించి ఆశీర్వచనాన్ని పొందారు.

బీఎస్ఎన్ఎల్ కొత్త రిటైల్ ఓచర్స్

ఏలూరు (వన్‌టౌన్):

బీఎస్ఎన్ఎల్ దేశవ్యాప్తంగా వినియోగదారులకు కొత్త వైఫై హబ్ స్పాట్ రిటైల్ ఓచర్స్‌ను ప్రవేశపెట్టినట్టు బీఎస్ఎన్ఎల్ జీఎం కేఎస్ వరప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రూ.50కు 14 రోజుల కాల పరిమితితో 2 జీబీ డేటా (4జీ ప్లస్), రూ.90కు 28 రోజుల కాలపరిమితితో 4 జీబీ డేటా (4జీ ప్లస్, హైస్పీడ్), రూ.500కు 28 రోజుల కాలపరిమితితో 30 జీబీ డేటా (4జీ ప్లస్ హైస్పీడ్) పొందవచ్చన్నారు. ఓచర్స్‌పై లభించే వాల్యూమ్‌లను గణనీయంగా పెంచామని చెప్పారు. రూ.100కు 28 రోజుల కాల పరిమితితో 5 జీబీ డేటా (గతంలో 2 జీబీ) 4 జీ ప్లస్ హైస్పీడ్, రూ.180కు 14 రోజుల కాలపరిమితితో 10 జీబీ డేటా (గతంలో 4 జీబీ) 4జీ ప్లస్ హైస్పీడ్ లభిస్తుందన్నారు. జిల్లావ్యాప్తంగా మంగళవారం నుంచి 6వ తేదీ వరకూ ఉచి సిమ్ మేళాను నిర్వహిస్తామన్నారు. బీఎస్ఎన్ఎల్ కస్టమర్ సెంటర్లు, ఫ్రాంచైజీల వద్ద డైరెక్ట్ సెల్లింగ్ ఏజెంట్లు వద్ద సిమ్‌లను ఉచితంగా పొందవచ్చన్నారు.

పోలవరం నిర్వాసితులకు

ప్రత్యేక సెల్ కావాలి


ప్రధాని మోదీని కలిసిన ఆర్థికవేత్త పెంటపాటి పుల్లారావు తదితరులు

తాడేపల్లిగూడెం (తాలూకా ఆఫీస్ సెంటర్): పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలపై ప్రధాని కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్ పెంటపాటి పుల్లారావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. గతనెల 29న పార్లమెంట్ భవనంలో డాక్టర్ పుల్లారావు తదితరులు ప్రధాని మోదీని కలుసుకుని సెల్ ఏర్పాటుపై వినతిపత్రం సమర్పించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయం రూ.15 వేల కోట్ల నుంచి రూ.75 వేలకు పెరిగినా ప్రాజెక్టు నిర్వాసితులకు చెల్లించే పునరావాస సహాయ కార్యక్రమాల పరిహారాలకు సొమ్మును పెంచకపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పునరావాస కాలనీలు నిర్మాణంతో పాటు భూ సేకరణ పరిహారాలను కూడా పెంచాలని కోరారు. సీపీఐ రాజ్యసభ సభ్యులు డి.రాజా, సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ తదితరులు ప్రధానిని కలిసిన వారిలో ఉన్నారు.



కడదాకా నీవెంటే..




ఎవరో తెలియదు.. ఎందుకో తెలియదు.. వైఎస్ రాజశేఖరరెడ్డిపై ప్రేమాభిమానాలు పెంచుకున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉండాలని నిశ్చయించుకున్నారు. వందల కిలోమీటర్ల దూరం నడుస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు.. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన వైఎస్.ప్రశాంత్, గుంటూరు జిల్లా మల్లయపాళెంకు చెందిన లంకపోటు సుబ్బారెడ్డి. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఓదార్పు యాత్ర.. వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్రల్లో తుదివరకు నడిచి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పుడు ప్రజాసంకల్పయాత్రలో ఇడుపులపాయ నుంచి నడుస్తూ వస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

–చిత్తూరు అర్బన్

మూగ వేదన!



తంబళ్లపల్లెలోని సిద్ధారెడ్డి కాలనీకి చెందిన డి రాజేశ్వరికి మాటలు రావు. పుట్టకతోనే మూగ. వికలాంగ పింఛన్ మంజూరు కోసం ముప్పుతిప్పలు పడాల్సి వస్తోంది. మాటలు రావని చెప్పడానికి సాక్ష్యం కావాలని అధికారులు చెప్పడంతో వైద్యుల వద్దకు వెళ్లింది. వారిచ్చిన ధ్రువీకరణ పత్రంలో 42 శాతం మాత్రమే వైకల్యం ఉండడంతో రాజేశ్వరి పింఛన్‌పై ఆశలు వదులుకుంది. పర్సెంటేజీతో పనిలేకుండా వైకల్యం ఉన్నవారందరికీ పింఛన్ ఇవ్వాలని రాజేశ్వరి తన సహాయకురాలి ద్వారా జగన్ వద్ద మొరపెట్టుకున్నారు.

– చిత్తూరు అర్బన్

ఎన్నాళ్లీ నోటీసులు?



'ఎప్పుడో బ్యాంకులో బంగారు కుదువబెట్టి లోను తీసుకున్నానప్పా. దాన్ని కట్టేసి వస్తువులు (ఆభరణాలు) కూడా తెచ్చేసినా. కానీ ఇంకా నేను అప్పు కట్టాలని బ్యాంకు వాళ్లు నోటీసులు పంపుతానే ఉండారు. ఎవుర్నిపోయి అడిగేదప్పా..' అంటూ కురబలకోట మండలం గొర్లవారిపల్లెకు చెందిన ఆనందరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కడపక్రాస్ వద్ద వైఎస్ జగన్‌తో పాటు ప్రజాసంకల్ప యాత్రలో నడిచిన ఆనందరెడ్డి తన బాధల్ని చెప్పుకున్నారు. చిన్నతిప్ప సముద్రం ఇండియన్ బ్యాంకులో బంగారు ఆభరణాలపై రుణం తీసుకుని చెల్లించేసినప్పటికీ ఇంకా బ్యాంకు అధికారుల నుంచి నోటీసులు వస్తూనే ఉన్నాయన్నారు.

కష్టాలు..కన్నీళ్లు



'అయ్యా.. ఓ ముఖ్యమంత్రి బిడ్డె ఉండి నువ్వీ ఎండలో తిరగతా ఉండావు. పగోడికీ వద్దయ్యా ఈ కట్టం. మాలాంటి కూలినాలీ సేసెటోల్ని ఈ గవర్నమెంటు రోజుకో మోసం సేస్తా ఉండాది. లోనంతా తోసేస్తామన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు. ఎక్కడ కట్టించినారు..? అంతా మోసం. మీకండాగా మేముంటాం..' అంటూ చింపిరెడ్డిగారిపల్లెకు చెందిన రైతు చిన్నప్ప వైఎస్ జగన్ ఎదుట కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈయన్ను వైఎస్ జగన్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడంతో ఒక్కసారిగా ఉద్వేగానికిలోనై కన్నీళ్లు పెట్టుకున్నారు.

రూపాయి కూడా రాలేదు



'సామీ.. పొలంలో నీళ్లు లేవు. కూలీనాలీ చేసి బతకతా ఉండాం. పాడి కోసం బ్యాంకులో నగలు పెట్టి 2013లో డబ్బు తీసుకున్నా. ఎలక్షన్‌కు ముందు చంద్రబాబు రుణమాఫీ చేస్తామన్నారు. కానీ మాకేమీ సేయకపోవడంతో డబ్బు కట్టేసి నగలు తెచ్చుకున్నా. మళ్లీ రూ.64 వేలు లోను తీసుకున్నా. అది కూడా కట్టేసినా. కానీ నా అప్పును కొట్టేస్తా ఉండామని రుణమాఫీ కాయితాన్నిచ్చారు. బ్యాంక్‌కు వెళితే రూపాయి కూడా రాలేదని సెబుతా ఉండారు' అంటూ గుర్రంకొండ మండలం మర్రిమేకలపల్లెకు చెందిన రైతు పోటగనం నాగిరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సీటీఎం వద్ద జననేతను కలిసి ప్రభుత్వం తనకు అందచేసిన రుణమాఫీ పత్రాన్ని చూపించారు.

జనహితుడు



మదనపల్లె నియోజకవర్గంలోని చిన్నతిప్పసముద్రంలో సోమవారం ప్రజా సంకల్పయాత్రకు స్వాగతం పలుకుతున్న జనం



జగన్‌కు అభివాదం చేస్తున్న మట్టివారిపల్లె గ్రామస్తులు



ఆర్‌సి కురవపల్లెలో రైతు కష్టాన్ని ఆలకిస్తూ..

• మరువలేని అభిమానం



వైఎస్సార్, జగన్ చిత్రపటాన్ని అందజేస్తున్న అభిమానులు

• మీ వెంటే..



జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అక్కాచెల్లెమ్మలు

నాలుగేళ్ల టీడీపీ పాలన
రోజులు గడుస్తున్నా దరి
దోపిడీ రాజ్యంలో నలిగి
అరాచక ప్రభుత్వం ఇంకె

నేనున్నానంటూ జననేత
బడుగు బలహీన వర్గాల్లో
నవరత్నాలతో వెల్లివిరిసి
రాజన్న రాజ్యం మళ్లీ తె

పేదల జీవితాల్లో వెలుగు
రైతు కష్టానికి ప్రతిఫలం
ప్రతి ఇంటా ఆనంద కాం
ఇదే జనహితుడి సంకల్ప

• సంకల్ప సారథ



ముదివేడు వద్ద పాదయాత్రల
ఎమ్మెల్యేలు నారాయణస్వామి



అంతా అస్తవ్యస్తం
చేరని సంక్షేమం
పోతున్న జనం
న్నాళ్లంటున్న ప్రజానీకం

అడుగేసిన తరుణం
్ గుండె నిండా ధైర్యం
న ఆనందం
స్తారనే నమ్మకం

లు నింపాలనే ఆశయం
దక్కాలనే ధ్యేయం
ంతులు నింపాలనే లక్ష్యం
ం.

ులు



ో ఎంపీ విజయసాయిరెడ్డి,
, సునీల్‌కుమార్

మధుర జ్ఞాపకం



సిద్ధారెడ్డిగారిపల్లెలో వైఎస్ జగన్‌తో చెల్లెమ్మల సెల్ఫీ

అవ్వకు భరోసా



కడప క్రాస్ వద్ద అవ్వను పలకరిస్తున్న మనవడు

కష్టాలు వింటూ..



అవ్వ కష్టాలు తెలుసుకుంటున్న జననేత

ప్రగతి రథానికి బాసటగా



వైఎస్ జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ కరచాలనం



మిద్దెపై నుంచి జగన్‌కు అభివాదం చేస్తున్న అభిమానులు

Praja Sankalpa Yaatra



సంకల్పానికి బాసటగా



అడ్డగిద్దవారిపల్లె వద్ద జగన్ రాక కోసం వేచి ఉన్న మహిళలు

• ఎదురుచూపు



మదనపల్లె : చిలకవారిపల్లెలో జననేతను చూసేందుకు..

• నవశకం



కాయలవారిపల్లెలో నవరత్నాలను వివరిస్తున్న జగన్

• ఆత్మీయ స్పర్శ



కడప క్రాస్ వద్ద ప్రయాణికులతో జగన్ కరచాలనం

• నేనున్నా..



అడ్డగిద్దవారిపల్లె వద్ద అక్కాచెల్లెమ్మలతో మాటామంతి

పెంటపాటి పుల్లారావుకు నిర్వాసితుల శుభాకాంక్షలు

పోలవరం రూరల్ : పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు వారి వెంట ఉండి న్యాయం జరిగేలా పోరాడుతానని ఆర్థిక వేత్త డాక్టర్ పెంటపాటి పుల్లారావు అన్నారు. పోలవరంలో పుల్లారావు నివాసం వద్ద నిర్వాసితులు సోమవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న పుల్లారావును పలువురు అభినందించారు. నిర్వాసితుల సమస్యలను అధికారులు, నాయకులు కూడా పూర్తిగా పట్టించుకుని పరిష్కరించకపోవడంతో పుల్లారావును ఆశ్రయించామని పలువురు పేర్కొన్నారు. తమకు అండగా ఉండి న్యాయం జరిగేందుకు పుల్లారావు ఎంతగానో కృషి చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుడి, ఎడమ కాలువల రైతులు, నిర్వాసితులు అధిక సంఖ్యలో పాల్గొని కృతజ్ఞతలతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తానింకి గంగరాజు, కారం చెల్లాయమ్మ, కట్టా కనకదుర్గ, వోడే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.1.50 లక్షల విరాళం

ద్వారకాతిరుమల : ద్వారకాతిరుమల నిత్యాన్నదాన ట్రస్టుకు ఇద్దరు భక్తులు వేర్వేరుగా సోమవారం రూ. 1.50 లక్షలను విరాళంగా అందించారు. ఇందులో భాగంగా ఏలూరుకు చెందిన విశాల సూర్యచంద్రరావు, శ్రీమహాలక్ష్మి దంపతులు రూ. 1,00,116లను నిత్యాన్నదాన కార్యాలయంలో జమ చేశారు. కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం పెదవుటుపల్లికి చెందిన కేసన శేఖర్ వాసు అనే భక్తుడు తన తల్లిదండ్రులు రాము, ప్రసూనాంబల పేరున రూ.50,116 లను అందించారు. దాతలకు ఆలయ ఈవో వేండ్ర త్రినాథరావు విరాళం బాండ్‌లను అందించి, అభినందించారు. అనంతరం వారికి స్వామివారి ప్రత్యేక దర్శన సౌకర్యాన్ని కల్పించారు.

వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన జనరల్ సెక్రటరీగా కామిరెడ్డి నాని



దెందులూరు : వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రటరీగా కామిరెడ్డి వెంకట నరసింహారావు (నాని)ని నియమిస్తూ ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం లిఖిత పూర్వక ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు కామిరెడ్డి నాని ఆదివారం శ్రీరామవరంలో విలేకరులతో మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రటరీగా పదవీ బాధ్యతలు అప్పజెప్పిన అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, దెందులూరు నియోజకవర్గ కన్వీనర్ కొఠారు రామచంద్రరావు, జిల్లా కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఆళ్ల నాని, ఏలూరు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు కోటగిరి శ్రీధర్, యూకే, యూరప్ దేశాల వైఎస్సార్ సీపీ కన్వీనర్ కొఠారు అబ్బయ్య చౌదరిలకు కృతజ్ఞతలు తెలిపారు. దెందులూరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, అభివృద్ధి, నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయానికి కృషి చేస్తానని చెప్పారు

పోస్టల్ ఏజెంట్ల నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఏలూరు (వన్‌టౌన్) : తపాలా శాఖలో ఏలూరు, జంగారెడ్డిగూడెం డివిజన్ల పరిధిలోని దేశీయ స్పీడ్ పోస్టు, రిజిస్టర్డ్ పోస్ట్, బిజినెస్, ఎక్స్‌ప్రెస్ పార్శిళ్లు బుక్ చేయుటకు, బట్వాడా చేయుటకు ఔట్ సోర్స్ పోస్టల్ ఏజెంటల (ఓపీఏ) నియామకాలకు ఆ శాఖ అధికారులు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. 10వ తరగతి పాసై కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. ఓపీఏలకు వారు సేకరించిన బట్వాడా చేసిన ఉత్తరాల సంఖ్య, బరువును బట్టి కమీషన్ చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ నెల 4న ఉదయం 10 గంటలకు ఏలూరు సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్, సత్రంపాడు, ఏలూరులో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు హాజరుకావాలని ఓ ప్రకటనలో కోరారు.

పేదలకు రుణాలు అందివ్వాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట) : పేదల జీవన స్థితిగతులు మెరుగుపరచడానికి బ్యాంకర్లు పెద్ద ఎత్తున రుణ సౌకర్యాన్ని కల్పించి పేదల ఆర్థిక పురోభివృద్ధికి దోహదపడాలని కలెక్టర్ కాటంనేని భాస్కర్ బ్యాంకర్లను కోరారు. నూతన సంవత్సరం సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏలూరు శాఖ ఏజీఎం రఘురాముడు, బిజినెస్ మేనేజర్ రామచంద్రరావు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కు బ్యాంకు డైరీని అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర బ్యాంకర్ల కమిటీ ఆదేశాల ప్రకారం, జిల్లాలో రూపొందించిన వార్షిక రుణ ప్రణాళిక ప్రకారం ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం బ్యాంకర్లు రుణాలను సకాలంలో అందించి పేదరిక నిర్మూలనకు సహకరించాలని కోరారు. కౌలు రైతులకు రుణాలు అందించడంలో పేదలకు హామీలేని రుణాలు అందించి యూనిట్ల స్థాపనకు సహకరించాలని ఆయన కోరారు. నూతన సంవత్సరంలో పేదరిక నిర్మూలనకు తమ వంతు సహకారం అందిస్తామని ఏజీఎం చెప్పారు.

తిలాపియాకు తిలోదకాలు

- కేజ్‌కల్చర్‌లో మత్స్యకారులకు నష్టాలు
- 5 నెలలుగా నిలిచిన చేపల పెంపకం
- బొచ్చె, శీలావతి పెంపకంపై ప్రణాళికలు
- కేజ్ కల్చర్‌కు క్రేజ్ తెచ్చేందుకు యత్నాలు



కొంగువారిగూడెం కేకేఎం ఎర్రకాలువ జలాశయంలో కేజ్ కల్చర్ (చేపల పెంపకం) నిర్మాణం

జంగారెడ్డిగూడెం రూరల్ :

కొంగువారిగూడెంలోని కేకేఎం ఎర్రకాలువ జలాశయంలో అమలు చేస్తున్న కేజ్ కల్చర్‌లో బొచ్చె, శీలావతి చేపలను పెంచేందుకు మత్స్యశాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. జిల్లాలో మధ్యతరహా ప్రాజెక్టుగా పేరుపొందిన ఎర్రకాలువ జలాశయంలో రెండేళ్లుగా కేజ్ కల్చర్‌ను అభివృద్ధి చేస్తున్నారు. చక్రదేవరపల్లి మత్స్యకారుల సంఘం 2016 మార్చి నెలలో చేపల పెంపకం చేపట్టింది. సాధారణ చెరువుల్లో కాలువల్లో కంటే కేజ్‌లో పెంచిన చేప అధిక బరువు పెరిగి మంచి దిగుబడులు వస్తాయంటూ అప్పట్లో అధికారులు చెప్పుకొస్తూ కేజ్ కల్చర్ చేపల పెంపకాన్ని ప్రారంభించారు. తిలాపియా జాతికి చెందిన చేపలను కేజ్‌లో విడిచిపెట్టి పెంపకాన్ని ప్రారంభించారు. ఇప్పటివరకు ఆరు సార్లు కేజ్‌కల్చర్‌లో చేపలను పట్టారు. అయితే అధికారులు ఆశించిన రీతిలో చేపలు బరువు పెరగలేదు. ఒక్కో చేప రెండు కేజీలపైన బరువు రావాల్సి ఉండగా కేవలం కేజీ లోపే పెరిగింది. దీంతో మత్స్యకారులు నష్టపోయారు. ఇప్పటి వరకు కేవలం 26 టన్నుల చేపల దిగుబడి మాత్రమే వచ్చింది. ఈ నేపథ్యంలో 5 నెలలుగా చక్రదేవరపల్లిలోని కేజ్ కల్చర్‌లో చేపల పెంపకం నిలిచిపోయింది. అధికారులు మత్స్యకారులతో సమావేశమై వారి అభిప్రాయాలను తీసుకున్నారు తిలాపియా జాతి చేపల పెంపకంపై మత్స్యకారులు విముఖత చూపారు.

బొచ్చె, శీలావతిల పెంపకంపై దృష్టి

కేజ్‌లో పెంచుతున్న తిలాపియా చేపలు అనుకున్న స్థాయిలో దిగుబడులు రాకపోవడంతో ఈసారి బొచ్చె, శీలావతి చేపలను కేజ్‌లో పెంచనున్నారు. వీటి పెంపకంపై మత్స్యశాఖ అధికారులు జలాశయాన్ని పరిశీలించి, నీటిని పరీక్షలు చేసి ప్రణాళికలు సిద్ధం చేశారు. దీంతో త్వరలో బొచ్చె, శీలావతి చేపలను కేజ్‌కల్చర్‌లో సాగు చేయనున్నారు.



చేపలకు వేసే మేత భద్రం చేసే షెడ్డు

ప్రారంభం కాని వేగవరం కేజ్‌కల్చర్

కేకేఎం ఎర్రకాలువ జలాశయంపై 6 మత్స్యకార సంఘాలు ఏర్పాటు చేశారు. చక్రదేవరపల్లి, వేగవరం, ఎ.పోలవరం, జంగారెడ్డిగూడెం, సింగరాయపాలెం, బొర్రంపాలెం మత్స్యకార సంఘాలు ఉన్నాయి, చక్రదేవరపల్లి, వేగవరం మత్స్యకార సంఘాలకు కేజ్ కల్చర్ల నిర్మాణం ద్వారా చేపల పెంపకం చేసుకునేలా మత్స్యశాఖ ఒక్కో కేజ్ కల్చర్‌కు 80 లక్షల చొప్పున రెండు కేజ్ కల్చర్‌లకు రూ.కోటి 60 లక్షలు నిధులు కేటాయించి నిర్మాణాలు చేపట్టారు. అయితే వేగవరంలో నిర్మించిన కేజ్‌కల్చర్ నిర్మాణం పూర్తయి నెలలు కావస్తున్నా ఇంకా చేపల పెంపకం ప్రారంభించలేదు.

కేజ్ కల్చర్ అంటే..

కేజ్ కల్చర్‌కు జలాశయంలో 30 అడుగుల లోతు ప్రాంతాన్ని ఎంపిక చేసి నీటిలో తేలియాడే ప్లాస్టిక్ డబ్బాలు మాదిరిగా ఉన్న సామాగ్రితో దీన్ని నిర్మిస్తారు. నీటిలో కదలకుండా నిర్మాణాన్ని చేపట్టి, గదుల్లో వలలను ఏర్పాటు చేస్తారు. సుమారు 24 నుంచి 30 అడుగుల లోతు వరకు చేపలు తిరుగాడేలా ఈ నిర్మాణాన్ని చేపడతారు. కేజ్‌కల్చర్ యూనిట్‌లో ఒక్కో స్టేజ్(గది) ఆరు అడుగుల పొడవు, నాలుగు అడుగుల వెడల్పు ఉండేలా నిర్మించారు. ఈ గదుల్లో వలలు అమర్చారు. ఇలా 24 గదులు ఏర్పాటు చేసి 79 వేల చేపపిల్లలను వీటిలో వదులుతారు. కేజ్‌కల్చర్‌లో పెరిగిన చేపలను పట్టేందుకు మత్స్యకారులకు బోట్లను, రక్షణగా స్విమ్మింగ్ జాకెట్లను అందిస్తారు. చేపలకు వేయాల్సిన మేతను భద్రపరిచేందుకు ఈ కేజ్‌కల్చర్‌లో అనుసంధానంగా ఒక షెడ్డును కూడా నిర్మిస్తారు.

అధిక దిగుబడులు వచ్చే చేపలపై దృష్టి

మరో 15 రోజుల్లో కేజ్‌లో చేపల పెంపకానికి చర్యలు తీసుకుంటున్నాం. తిలాఫియా చేపల పెంపకం ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవడంతో మత్స్యకారులు వెనుకంజ వేస్తున్నారు. దీంతో ఈసారి బొచ్చె, శీలావతి వంటి చేపలు పెంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. మత్స్యకారులతో సమావేశమై అధిక దిగుబడులు వచ్చే చేపలను పెంచేలా నిర్ణయం తీసుకుంటాం

– ఫణిప్రకాష్, ఇన్‌చార్జి జేడీ, మత్స్యశాఖ

డంపింగ్ యార్డులు తప్పనిసరి

'మీ కోసం'లో కలెక్టర్ భాస్కర్

ఏలూరు (ఆర్ఆర్ పేట) :

జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో తప్పనిసరిగా డంపింగ్ యార్డులు ఉండి తీరాల్సిందేనని కలెక్టర్ కాటంనేని భాస్కర్ చెప్పారు. స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన 'మీ కోసం' కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. భీమడోలు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన డంపింగ్ యార్డు, వర్మీ కంపోస్ట్ షెడ్డును నిర్మిస్తున్నారని దానివల్ల దుర్వాసన వచ్చి అనారోగ్యం ఏర్పడే ప్రమాదముందని డంపింగ్ యార్డు, వర్మీం కంపోస్ట్ నిర్మాణాలను నిలుపుదల చేయాలని కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ గ్రామాల్లో ఎక్కడ చూసినా చెత్తా చెదారం కనిపిస్తోందని గ్రామసీమలుగా పేరుగాంచిన పల్లెలు అపరిశుభ్ర వాతావరణంలో కనిపిస్తున్నాయన్నారు. చెత్త వల్ల గ్రామాల్లో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని, చెత్తా చెదారాన్ని తరలించేందుకు డంపింగ్‌యార్డులు తప్పనిసరిగా ఉండాల్సిందేనన్నారు.



'మీ కోసం' కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ కె.భాస్కర్

- అత్తిలి మండలం కొమ్మరకు చెందిన మంతెన వెంకట రామకృష్ణ వినతిపత్రం సమర్పిస్తూ గ్రామంలో నివాస గృహాలకు అతి సమీపంలో చేపల చెరువులున్నాయని ఇటీవల ఆ చెరువుల్లో చేపలకు బదులు రొయ్యల పెంపకం సాగిస్తున్నారని రొయ్యల సాగు వల్ల చుట్టుపక్కల నీరు కలుషితమై మంచినీటికి బదులుగా ఉప్పునీరు వస్తోందన్నారు. ఈ చెరువు కింద వ్యవసాయానికి మరుగుబోదె సౌకర్యం లేకపోవడం వల్ల పంట బోదెలోకి ఉప్పునీరు వచ్చి భూసారం కోల్పోయి పంటలు సరిగ్గా పండడం లేదని అందువల్ల ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ మత్స్యశాఖాధికారులు స్వయంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.
- కామవరపుకోట మండలం జలపావారిగూడెంకు చెందిన గురుబప్పు సుబ్బమ్మ అనే మహిళ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తూ గ్రామంలో తనకు 4 ఎకరాల జీడితోట ఉందని నీరు లేకపోవడం వల్ల తోట ఎండిపోతోందని బోరు వేయించాలని కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ భూగర్భజలాలు అడుగంటిపోయాయని కాబట్టి బోరు ఇచ్చే అవకాశం లేదన్నారు. భూగర్భ జలాలు పెంచేందుకు ప్రతి ఒక్కరూ పంటకుంటలు తప్పనిసరిగా నిర్మించుకోవాలన్నారు. ఇతరుల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి పరిష్కారానికి కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జేసీ పి.కోటేశ్వరరావు, ఏజేసీఎం హెచ్ షరీఫ్, డీఆర్ఓ కె.హైమావతి, హౌసింగ్ పీడీ ఈ.శ్రీనివాసరావు, డీపీఓ ఎం.వెంకటరమణ, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసులు, డీసీహెచ్ఎస్ డాక్టర్ కె.శంకరరావు, ఐసీడీఎస్ పీడీ ఎస్.విద్యావతి, డీఈఓ సీవీ రేణుక, ఆర్అండ్‌బీ ఎస్ఈ నిర్మల, పంచాయతీరాజ్ ఎస్ఈ మాణిక్యం పాల్గొన్నారు.

ఆపే దమ్ము లేదా?



థియేటర్లలో సినిమా మొదలుకాకుండానే పొగ తాగవద్దంటూ హెచ్చరికలు.. టీవీ సీరియళ్లు, సినిమా మధ్యలో పొగతాగే సన్నివేశాలు వస్తే నిషేధమంటూ స్క్రోలింగ్‌లు... ఎక్కడ పడితే అక్కడ హోర్డింగ్‌లు, ప్రచారాలు.. అయినా ధూమపాన నిషేధ చట్టం వాస్తవంలో అమలు కావడంలేదు. బహిరంగ ప్రదేశాల్లోనే గుప్పు గుప్పుమంటూ పొగ వదులుతున్నా చర్యలు తీసుకునే పట్టించుకునేవారు కరువయ్యారు.



తణుకు :

యువకుల నుంచి వృద్ధుల వరకు ఎక్కడ పడితే అక్కడ ఇష్టానుసారం పొగరాయులు దమ్ము కొడుతున్నా అధికారులకు మాత్రం ఆపే దమ్ము లేదని బహిరంగంగానే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు నిషేధిత చట్టం ఉందనే విషయమే మర్చిపోయే ప్రమాదం ఏర్పడుతోంది. జిల్లాలోని బహిరంగ ప్రదేశాల్ల ధూమపానం నిషేధం అమలుకు నోచుకోవడంలేదు. రైల్వే, ఆర్టీసీ, పోలీస్, మున్సిపల్ అధ్ధికారుల సమన్వయ లోపం కారణంగా పొగ రాయుళ్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఎక్కడపడితే అక్కడ గుప్పుగుప్పుమంటూ పీల్చి వదిలేస్తున్నారు. ఎదుటివారికి వ్యాధులు అంటగట్టేస్తున్నారు. బహిరంగ ధూమపాన నిషేధ చట్టం (సీఓటీపీ) ప్రకారం బస్టాండ్, రైల్వేస్టేషన్, సినిమాహాళ్లు, మార్కెట్, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, జనసంచారం ఉండే బహిరంగ ప్రదేశాల్లో నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ధూమపానం చేస్తే జరిమానా విధించవచ్చు. ఈ మేరకు అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. నిషేధిత స్థల ప్రభావాన్ని బట్టి పొగరాయుళ్లకు రూ.200 నుంచి రూ.2 వేల వరకు జరిమానా విధించవచ్చు. అయితే కోర్టు ఆదేశాలను అమలు చేయడంలో మాత్రం అధికారులు విఫలమవుతున్నారు. పొగాకు ఉత్పత్తులను 18 ఏళ్లలోపు ఉన్నవారికి అమ్మినా జరిమానా విధించాలి. పొగాకు నియంత్రణ, బహిరంగ ధూమపానాన్ని అరికట్టేందుకు, చట్టం అమలు బాధ్యతను పోలీస్ శాఖకు అప్పగించింది. చాలా ప్రాంతాల్లో పోలీసులు బహిరంగ ప్రదేశాల్లో పొగతాగే వారిపై ఒక్క కేసు కూడా నమోదు చేయలేదు.

- బహిరంగ ప్రదేశాల్లో యథేచ్ఛగా ధూమపానం
- అమలు కాని బహిరంగ ధూమపాన నిషేధ చట్టం
- జిల్లాలో నెలకు రూ.30 కోట్ల మేర అమ్మకాలు
- చట్టాన్ని గాలికి వదిలేసిన అధికారులు

క్యాన్సర్లకు కారకాలు

ఫ్యాషన్ అంటూ కొందరు.. అలవాటు అంటూ ఇంకొందరు పొగాకును కాల్చి పారేస్తున్నారు. జిల్లాలో అనధికారికంగా పొగాకు ఉత్పత్తులతో పాటు సిగరెట్లు పెద్ద ఎత్తున దిగుమతి అవుతున్నాయి. అధికారుల కళ్లు గప్పి వీటిని రహస్య ప్రాంతాల్లో ఉంచి అక్కడి నుంచి షాపులకు తరలిస్తున్నట్టు తెలుస్తోంది. ఇటీవల తణుకులో ఈ రకంగా నిల్వ ఉంచిన సుమారు రూ.10 లక్షలు విలువైన పొగాకు ఉత్పత్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో నెలకు సుమారు రూ.30 కోట్ల మేర కేవలం పొగాకు ఉత్పత్తులు, సిగరెట్ల విక్రయాలతోనే చేతులు మారుతున్నట్లు తెలుస్తోంది. పొగ తాగే వారితో పాటు ఆ పొగ పీల్చే వారిలో 30 శాతం ఊపిరితిత్తుల క్యాన్సర్లు వస్తున్నాయి. అంతేకాకుండా గుండె, ఊపిరితిత్తుల వ్యాధులతోపాటు ఇతర ప్రాణాంతక జబ్బులు వచ్చే అవకాశం ఉంది. పొగాకు, సిగరెట్ల ఉత్పత్తులతో తలెత్తుతున్న అనర్థాలను దృష్టిలో ఉంచుకుని బహిరంగ ప్రదేశాల్లో ధూమపానాన్ని నిషేధిస్తూ కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ 2008, ఆక్టోబర్ 2న బహిరంగ ధూమపాన నిషేధ చట్టం (సీఓటీపీ–2008) రూపొందించింది. అయితే అధికారులు మాత్రం అక్కడక్కడా తూతూమంత్రంగా బోర్డులు ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటున్నారు. ప్రత్యక్షంగా పొగతాగినా ఇతరులు వదిలే పొగ పీల్చినా వ్యాధుల బారిన పడతారని వైద్యులు చెబుతున్నారు. పోలీస్ అధికారులు ఇప్పటికైనా స్పందించి బహిరంగ ప్రదేశాల్లో ధూమపాన నిషేధ చట్టాన్ని సమర్థంగా అమలు చేయాలని పలువురు కోరుతున్నారు.

ఇబ్బందులు ఉన్నాయి



బహిరంగంగా ధూమపానం చేస్తే జరిమానాలు విధించేలా చట్టాలు ఉన్నాయి. అయితే క్షేత్రస్థాయిలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మద్యం తాగినే బ్రీత్ ఎన్‌లైజర్ ద్వారా పరీక్షించవచ్చు. కానీ పొగతాగేవారికి ఇలాంటి పరీక్షలు చేయడం కుదరడంలేదు. దీంతో ఒక్కో సందర్భంలో గుర్తించడం సాధ్యం కావడంలేదు. అయితే బహిరంగ ధూమపానం చేస్తే జరిమానాలు విధిస్తాం. ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా వ్యవహరిస్తే అందరికీ మేలు జరుగుతుంది.

– ఎస్.వెంకటేశ్వరరావు, డీఎస్పీ, కొవ్వూరు

జన్మభూమిలో అర్హులకు తెల్లరేషన్‌కార్డులు

జేసీ పి.కోటేశ్వరరావు



జేసీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న సమాచార శాఖ ఏడీ భాస్కర నరసింహం

ఏలూరు (ఆర్‌ఆర్ పేట) : జన్మభూమిలో అర్హులైన పేదలకు తెల్లరేషన్ కార్డులు, పెన్షన్లు అందిస్తున్నట్టు జేసీ పి.కోటేశ్వరరావు చెప్పారు. జేసీ బంగ్లాలో నూతన సంవత్సరం సందర్భంగా సమాచార శాఖ ఏడీ భాస్కర నరసింహం ఆధ్వర్యంలో సమాచార శాఖ డివిజనల్ పీఆర్ఓ ఆర్‌వీఎస్ రామచంద్రరావు, ఏపీఆర్ఓలు దుర్గాప్రసాద్, సాయిబాబా, సమాచార శాఖ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి పులి వినాయక బాబులు జేసీకి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో పేదల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను విస్తృతస్థాయిలో ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో సమాచార శాఖ మరింత కష్టపడి పనిచేయాలని కోరారు.

పింఛన్లు అమ్ముకుంటున్న జన్మభూమి కమిటీలు

కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జుత్తిగ విమర్శ

భీమవరం : పేదలకు ఉపయోగపడాల్సిన పింఛన్లు జన్మభూమి కమిటీ సభ్యులు వ్యాపారంగా మార్చి అమ్మకాలు చేస్తున్నారని కల్లు గీతకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జుత్తిగ నర్సింహమూర్తి సోమవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. 50 ఏళ్లు నిండిన కల్లుగీత కార్మికులందరికీ పింఛన్లు ఇవ్వాలని ప్రభుత్వ ఉత్తర్వులున్నప్పటికీ గ్రామాల్లోని జన్మభూమి కమిటీలు అడ్డుపడుతున్నారని గత రెండేళ్లుగా గీత కార్మికులు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకుంటే జన్మభూమి కమిటీలు వారికి కావాల్సిన వారికి మంజూరు చేయిస్తున్నారన్నారు. దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని నర్సింహమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. దేవరపల్లి మండలంలోని పల్లంట్ల, యాదవోలు తదితర గ్రామాల్లో పింఛన్ల అమ్మకాలు సాగుతున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పింఛన్ల మంజూరులో జన్మభూమి కమిటీల ప్రమేయం లేకుండా గతంలో మాదిరిగా ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ ద్వారా పింఛన్లు ఇవ్వాలని నర్సింహమూర్తి ఓ ప్రకటనలో కోరారు.

జన్మభూమిపై కళా ప్రదర్శనలు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట) : జిల్లాలో 909 గ్రామ పంచాయతీల్లో చేపట్టే జన్మభూమి–మా ఊరు గ్రామ సభల్లో ప్రజలను చైతన్యపరచడానికి మంగళవారం నుంచి 6వ తేదీ వరకు 15 బృందాలు, జనవరి 7వ తేదీ నుంతి 11వ తేదీ వరకు 15 బృందాలు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో కళా ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్టు సమాచార శాఖ ఏడీ విష్ణుబొట్ల భాస్కర నరసింహం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి జిల్లాలో 15 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాంస్కృతిక కళా ప్రదర్శనలు పెద్ద ఎత్తున చేపట్టనున్నట్టు ఆయన చెప్పారు.

ప్రతి కుటుంబానికి నెలకు రూ.10 వేల ఆదాయం

– కలెక్టర్ భాస్కర్

ఏలూరు (ఆర్‌ఆర్ పేట) : జిల్లాలో పల్స్ సర్వే ఆధారంగా ప్రతి పేద కుటుంబం నెలకు రూ.10 వేలు ఆదాయం సమకూర్చేలా ఏం చేయాలో గ్రామాలవారీగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ కాటంనేని భాస్కర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల జరిపిన పల్స్ సర్వే సమగ్ర డేటా ఆధారంగా ఏ కుటుంబానికి రూ.10 వేలలోపు ఆదాయం వస్తుందో ఆ కుటుంబాన్ని గుర్తించాలన్నారు. ఏ పథకం అందిస్తే పేదలు ఆర్థికంగా ప్రగతి సాధిస్తారో ప్రణాళిక సిద్ధం చేసేందుకు ప్రత్యేక యాప్‌ను సిద్ధం చేస్తున్నట్టు చెప్పారు. పేద వర్గాలకు ఏ విధంగా చేయూత అందించాలో వాటి వివరాలను కూడా యాప్‌లో పొందుపరచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణాల మాఫీ, గృహాలు పొందిన వారి వివరాలను అందచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పథకాల్లో లబ్ధి పొందిన వారి వివరాలను జన్మభూమి–మా ఊరు కార్యక్రమంలో ప్రతి గ్రామసభలో ప్రదర్శించాలన్నారు. సమావేశంలో జేసీ పి.కోటేశ్వరరావు, ఏజేసీఎంహెచ్. షరీఫ్, డీఆర్ఓ కె.హైమావతి, పంచాయతీరాజ్ ఎస్ఈ మాణిక్యం, ఆర్అండ్‌బీ ఎస్ఈ నిర్మల, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసులు, డీపీఓ ఎం.వెంకటరమణ, డ్వామా పీడీ గణేష్ పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

ఏలూరు టౌన్ : ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ముఖ్యంగా అంటు వ్యాధుల బారినపడకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కాటంనేని భాస్కర్ జిల్లా వైద్యారోగ్య శాఖాధికారిణి బి.సుబ్రహ్మణ్యేశ్వరిని ఆదేశించారు. కలెక్టరేట్‌లో నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలెక్టర్‌ను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో నూతన సంవత్సరంలో అనుసరించాల్సిన విధివిధానాలపై కలెక్టర్ హితబోధ చేశారు. వైద్య ఆరోగ్య శాఖ ఈ ఏడాది మరింత కష్టపడి పనిచేయాలని, ముఖ్యంగా ఏజెన్సీ ఏరియాలో అంటువ్యాధులు ప్రబలకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో కాన్పుల్లో 86 శాతం ఆపరేషన్ల ద్వారా జరగడం చాలా బాధాకరమని సాధారణ డెలివరీ అయ్యేలా వైద్యులు శ్రద్ధ వహించాలని ఆదేశించారు.

విద్యాబోధనపై శ్రద్ధ చూపండి

ఉపాధ్యాయులకు కలెక్టర్ భాస్కర్ సూచన



పీఆర్‌టీయూ డైరీని విడుదల చేస్తున్న కలెక్టర్ కె.భాస్కర్

ఏలూరు (ఆర్‌ఆర్ పేట) : పిల్లలకు పాఠాలు బోధించడంలో గురువులు శ్రద్ధ వహిస్తే ఒకతరం పూర్తిస్థాయి విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దబడతారని అప్పుడే ప్రపంచానికి విద్యారంగంలో ఆదర్శంగా నిలుస్తుందని కలెక్టర్ కాటంనేని భాస్కర్ చెప్పారు. నూతన సంవత్సరం సందర్భంగా పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంస్థ ముద్రించిన డైరీని కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రత్యేక క్లాస్ తీసుకుని విద్యాబోధనపై శ్రద్ధ చూపాలే తప్ప ఉపాధ్యాయులు రాజకీయాల జోలికి వెళ్లవద్దని, భావిభారత పౌరుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే గురుతర బాధ్యతను విడనాడవద్దని ఆయన హితవు పలికారు. పీఆర్‌టీయూ నేత వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గతంలో మాదిరిగా ఇష్టానుసారం పాఠశాలలకు వెళ్లే సంస్కృతి పోయిందని ప్రతి ఒక్కరూ నేడు విధిగా పాఠశాలలకు వెళ్లి కచ్చితంగా బయోమెట్రిక్ హాజరు వేయాల్సి ఉంటుందన్నారు. ఉపాధ్యాయుల్లో మార్పు వచ్చిందని నూరు శాతం సమాజ సంక్షేమానికి ఉపయోగపడేలా ఆధునిక విద్యావిధానాన్ని అమలు చేస్తామని వెంకటేశ్వరరావు చెప్పారు. ఏపీటీఎఫ్ రూపొందించిన వార్షిక క్యాలెండర్‌ను కలెక్టర్ విడుదల చేశారు.

వరసిద్ధి వినాయకునికి ప్రత్యేక పూజలు



ఆచంటలోని వరసిద్ధి వినాయకుడి ఆలయంలో హోమం చేస్తున్న భక్తులు

ఆచంట: స్థానిక కొత్తూరు సెంటరులోని వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద హోమం, స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు చేశారు.

● ఐదు రోజుల పాటు స్థానిక కాపులవీధి రామాలయం వద్ద నిర్వహించిన ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు సోమవారం ముగిశాయి. ముగింపు సందర్భంగా ఆలయం వద్ద పెద్ద ఎత్తున కుంకుమ పూజలు నిర్వహించారు.

'వాసవీ' చీరల వేలం



వాసవీ ఆలయంలో చీరల వేలం నిర్వహిస్తున్న ఈవో జగన్మోహన్‌శ్రీనివాస్

పెనుగొండ: నగరేశ్వర మహిషాసురమర్దనీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహించిన చీరల వేలంలో రూ.21,080 ఆదాయం లభించినట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ తెలిపారు. పోడూరు దేవస్థానాల ఈఓ గుబ్బల రామపెద్దింట్లురావు పర్యవేక్షణలో చీరల వేలం నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు, వాసవీ యువజన సంఘం సభ్యులు వేలంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ నూలి గణేష్‌రావు, కుడుపూడి నాగేశ్వరరావు, వేండ్ర రవికుమార్, వేండ్ర రామమోహన్‌రావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

డివైడర్‌ను ఢీకొని వ్యక్తి మృతి

ఏలూరు టౌన్ : పెంటపాడు మండలం రావద్రకు చెందిన వ్యక్తి ఏలూరు ఆశ్రం ఆసుపత్రి వద్ద రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టి మృతి చెందాడు. గాడి సాయికృష్ణ (23) ఏలూరులోని బావిశెట్టివారిపేటలో బంధువు దిన కార్యక్రమానికి ఆదివారం వచ్చాడు. అనంతరం రాత్రి 2.30 గంటల సమయంలో తన బంధువు చామంటి నాగేంద్రకుమార్ (23)ను తీసుకుని మోటారు సైకిల్‌పై రావద్రకు బయలుదేరాడు. ఆశ్రం ఆసుపత్రి వద్ద రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టటం తో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. నాగేంద్రకుమార్ చికిత్స పొందుతున్నాడు.

న్యూ ఇయర్ జోష్

● నియోజకవర్గ వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు
● ఆదివారం రాత్రి నుంచే సంబరాలు



కొమ్ముచిక్కాలలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి పితాని సత్యనారాయణ



ఆచంట కచేరి సెంటరులో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు, పాల్గొన్న ఎస్సై మూర్తి



ఎంపీపీ జాలిసురేఖ నివాసంలో కేక్ కట్ చేస్తున్న మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది

ఆచంట: నియోజకవర్గంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఉత్సాహంగా నిర్వహించారు. పాత సంవత్సరానికి వీడ్కోలు చెప్పి నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక కచేరి సెంటరులో ఆదివారం యువకులు కేక్ కట్ చేశారు. వేడుకలో ఎస్సై ఏజీఎస్ మూర్తి పాల్గొన్నారు. కొత్తూరు వినాయకుని గుడి వద్ద యువకులు బాణసంచా కాల్చి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. మద్యం దుకాణాలు, బిర్యానీ సెంటర్లు కిటలాడాయి. మహిళలు ఇళ్ల ముందు రంగవల్లులతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కవురు శ్రీనివాసు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆదివారం సాయంత్రం నుంచే పోలీసులు బందో బస్తు ఏర్పాటు చేశారు.

మంత్రి పితాని ఇంట కోలాహలం

మంత్రి పితాని సత్యనారాయణ స్వగ్రామమైన కొమ్ముచిక్కాలలో అధికారులు, పార్టీ నాయకులు ఆయనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ మండల అధ్యక్షుడు కేతా మీరయ్య మంత్రి పితానిచే నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరింపజేశారు. రాష్ట్ర ప్రజలకు మంత్రి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కేక్ కట్ చేసిన ఎంపీపీ, ఏఎంసీ చైర్మన్లు

నూతన సంవత్సర వేడుకలను ఎంపీపీ మేకా పద్మకుమారి గృహంలో ఘనంగా జరుపుకున్నారు. ఆమె కేక్ కట్ చేసి మండల ప్రజలకు, అధికారులకు ప్రజా ప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సంగాని వెంకటేశ్వరరావు, తహసీల్దారు కె.రాజేంద్రప్రసాదరావు, డెప్యూటీ తహసీల్దారు ఆర్వీ కృష్ణారావు, వివిధ శాఖల అధికారులు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

● ఏఎంసీ కార్యాలయంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలో చైర్మన్ ఉప్పలపాటి సురేష్‌బాబు కేక్ కట్ చేశారు. ఏఎంసీ కార్యదర్శి రామారావు పాల్గొన్నారు.

● కొడమంచిలి పెదపేట స్పెషల్ స్కూల్‌లో నిర్వహించిన వేడుకలో అంబేద్కర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకర సీతారామ్, ప్రధానోపాధ్యాయుడు అంజూరి శ్రీనివాసు పాల్గొన్నారు.

పెనుగొండ మండలంలో

పెనుగొండ : నూతన సంవత్సర వేడుకలు పెనుగొండ మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలానికి చెందిన నాయకులు మంత్రి పితాని సత్యనారాయణ చేతుల మీదుగా కేక్ కట్ చేయించి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆచంట నియోజకవర్గ సమన్వయకర్త కవురు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పెనుగొండ ఎంపీపీ పల్లి జాలీసురేఖ నివాసంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది కేక కట్ చేసి నూతన సంవత్సర సంబరాలు నిర్వహించారు. యువకులు ఉత్సాహంగా గడిపారు. అధికారులు ప్రజా ప్రతినిధుల నివాసాలకు వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి పితానికి నాయకుల శుభాకాంక్షలు

స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పితాని సత్యనారాయణకు పలువురు పెనుమంట్ర మండల నేతలు సోమవారం ఆయనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ సానబోయిన గోపాలకృష్ణ, ఎంపీపీ కె.సరోజిని, జెడ్పీటీసీ సభ్యుడు సత్తి ఆదినారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు తమనంపూడి శ్రీనివాసరెడ్డి, చింతపల్లి సత్యనారాయణ, పార్టీ నాయకులు కర్రి జగదీష్‌రెడ్డి, కడలి ఏడుకొండలు, డీసీ చైర్మన్‌లు వెలగల బులిరామిరెడ్డి, గంధం వెంకట్రాజు, కర్రి సుబ్బారెడ్డి, కర్రి అమృతరామిరెడ్డి, కట్టా బాలాజీవనకుమార్, కారిపల్లి భాస్కరరావు, పలువురు సర్పంచ్‌లు, అధికారులు మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

వాడవాడలా వేడుకలు

పెనుమంట్ర: నూతన సంవత్సర వేడుకలు ఊరూరా సోమవారం సందడిగా జరిగాయి. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ప్రతిఇంటి ముందు వెలిసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. బాలలు గ్రీటింగ్‌కార్డులు ఇచ్చుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలు ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. నత్తారామేశ్వరం, జుత్తిగ శివాలయాల్లో అభిషేకాలు చేశారు. పెనుమంట్ర, ఓడూరు, ఆలమూరు, మార్టేరు చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.

ప్రభుత్వ మార్పుకు నాంది కావాలి

వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ కవురు శ్రీనివాసు నూతన సంవత్సరం ఆకాంక్ష

పెనుమంట్ర: ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోని టీడీపీ పాలన ఈనూతన సంవత్సరంలో అంతమొందాలని ఆచంట నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కన్వీనర్ కవురు శ్రీనివాసు ఆకాంక్షించారు. మార్టేరులోని నియోజకవర్గ స్థాయి పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన నూతన సంవత్సర స్వాగత వేడుకలో ఆయన మాట్లాడారు. పెద్దనోట్ల రద్దుతో పేదల కడుపు కొట్టిన ప్రభుత్వానికి వారి ఉసురు తగలక మానదన్నారు. చౌకడిపోలను నిర్వీర్యం చేసి నిత్యావసర వస్తువులను బ్లాక్‌లో అమ్మిస్తున్న ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజు తొందరలోనే ఉందన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధనతో ప్రజల మధ్య నడుస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర మరింత ఉత్సాహంగా ముందుకు సాగాలని, ఆచంట నియోజకవర్గ ప్రజలంతా అన్నిరంగాలలోనూ అభివృద్ధి, అభ్యున్నతి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి మేడపాటి చంద్రమౌళీశ్వరరెడ్డి, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర సీతారామ్, జిల్లా కార్యవర్గ సభ్యులు అల్లం బులిరెడ్డి, వైట్ల కిషోర్, వెలగల వెంకటరమణ, వెలగల శ్రీనివాసరెడ్డి, మట్టా ఆనందకుమార్ మాట్లాడారు. నియోజకవర్గం నలుమూలల నుంచి విచ్చేసిన కార్యకర్తలు, నాయకుల సమక్షంలో పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను కవురు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆచంట, పెనుమంట్ర, పెనుగొండ, పోడూరు మండలాల పార్టీ అధ్యక్షులు ముప్పాల వెంకటేశ్వరరావు, కర్రి వేణుబాబు, దంపనబోయిన బాబూరావు, రుద్రరాజు శివాజీరాజు, మండల ఎస్సీ, బీసీ సెల్ అధ్యక్షులు బుర్రా రవికుమార్, దొంగ దుర్గాప్రసాద్, నాయకులు అల్లం భాస్కరరెడ్డి, ఉన్నమట్ల మునిబాబు, వెలగల నారాయణరెడ్డి, సత్తి వెంకటరెడ్డి, కీర్తి కనకయ్య, పోడూరి సత్యసాయిబాబా, శెట్టిబత్తుల సువర్ణరాజు, జుత్తిగ బాలయ్య, పిల్లి నాగన్న, దొంగ రామకృష్ణ, షేక్ సాహెబ్, గుడిమెట్ల సత్యనారాయణరెడ్డి, కర్రి సురేష్‌రెడ్డి, వీరవల్లి స్వామి, కుడిపూడి సత్యనారాయణ, గుడాల సుబ్బారావు పాల్గొన్నారు.



మార్టేరులో పార్టీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కవురు శ్రీనివాసు, పార్టీ నాయకులు

వెండితెర



ఆచంట
కల్యాణచక్రవర్తి : ఒక్క క్షణం
పెనుగొండ
మినర్వా : కాష్మోరా
పాలకొల్లు
గీతా అన్నపూర్ణ : హలో
మారుతి : ఎంసిఏ
అడబాల స్క్రీన్ 1 : ఎంసీఏ
అడబాల స్క్రీన్ 2 : హలో
శ్రీనివాస డీలక్స్ : ఆక్సిజన్
శ్రీనివాస మినీ : రాజుగారి గది 2
శ్రీనివాస డిజిటల్ : ఇఈ
రంజని : సప్తగిరి ఎల్ఎల్‌బీ

Why is the right kidney lower than..



P. Neelakantaiah
School Assistant, ZPHS, Kammakandriga, Chittoor.

Excretion - The wastage disposing system

Chemical reactions occur in the cells of living organisms all the time to carry out the life process. The sum of these reactions is called 'Metabolism'. Metabolism produces useful products as well as toxic by-products. These toxic substances have to be removed as they are harmful if allowed to accumulate. The removal of metabolic waste products from the body of an organism is known as 'Excretion'.

The major excretion products are CO_2, excess water and Nitrogen compounds like ammonia, urea, uric acid etc.

Keywords

Afferent arteriole: After entering the kidney, the renal artery divides and enters into each nephron as afferent arteriole and forms glomerulus.

Anticoagulant: The biochemical substance which prevents blood clotting is called 'anticoagulant'.

Alkaloid: These are nitrogenous by products and poisonous biochemicals stored in different parts of the plants.

Creatinine: This is one of the organic substances present in the urine along with other substances.

Calyces: In the medulla of kidney there are inverted pyramids. The broad end of each pyramid is branched. It appears like sepals of a flower and is called 'calyces'.

Dialyser: The apparatus through which blood is purified undercontrolled conditions. This is used for the patients who suffer from kidney damage.

Efferent arteriole: The arteriole of renal artery which is coming out of glomerulus is called 'efferent arteriole'.

Haemodialysis: The process of purifying the blood of a person with damaged kidneys by a dialysis machine is called 'haemodialysis'.

Micturition: Elimination or excretion of urine from urinary bladder is called 'micturition'. This is due to action of sphincter muscles in the bladder.

Podocyte cells: A single layer of squamous epithelial cells lining the glomerulus in Bowman's capsule.

Urochrome: The coloured pigment which gives amber colour to the urine.

Dializing fluid: The fluid present in the dialyzer apparatus of dialysis process. Nitrogenous wastes are absent in dialyzing fluids. So it can help to remove nitrogenous wastes from the blood easily there by purifying the blood.

Hilus: The concaved structure or a fissure present in the inner side of the kidney is know as Hilus. It is the point for the entry of a renal artery and exit of renal vein and ureter.

Hypertonic urine: The primary urine from which 75% of water content is removed in the PCT is called 'hypertonic urine'. In the presence of vasopressin the reabsorption of water takes place.

Metabolic activities: Anabolic and Catabolic activities are collectively called as metabolic activities.

Malpighian body: It is the main part of nephron. It comprises of Bowman's capsule and Glomerulus.

Primary urine: Filtrate from the glomerulus is called 'primary urine' which is almost equal to blood in chemical composition except the presence of blood cells.

Renal vein: It carries deoxygenated blood.

Tubular reabsorption: The peritubular capillaries around PCT reabsord the useful components of primary urine such as Glucose, Amino acids, Vitamin C, Potassium, Calcium, Sodium chlorides and 75% of water.

Urinary bladder: It is a median, pear shaped and distensible sac present in the pelvic part of the abdomen, It stores 300-800 ml of urine temporarily.

Vasopressin: It is the hormone (hormone secreted by pituitary). It is secreted only when concentrated urine is to be passed out.

Important Questions&Answers

1. Why is the right kidney lower than the left kidney?

A. The right kidney is lower than the left kidney due to the presence of the largest digestive gland liver on the right side.

2. Write the excretory organs for the following animals.
a) Annelida *b) Echinodermata*
c) Protozoa *d) Arthropoda*

A. a) Annelida-Nephridia
b) Echinodermata-Water vascular system.
c) Protozoa-Simple diffusion
d) Arthropoda - Green glands, Malphighian tubules

3. Distinguish between primary and secondary metabolites.

Primary metabolites

i) The bio-chemical substances which are required for normal growth and development are called 'primary metabolites'.
ii) Carbohydrates, fats and proteins are the example of primary metabolites.

Secondary metabolites

i) The biochemical substances which are not required for growth and development are called 'secondary metabolites'.
ii) Alkaloids, tannins, resins, gums, latex etc., are the examples of secondary metabolites.



4. Name different excretory organs in human body and excretory material generated by them.

A. Excretory organs in human body and excretory materials generated by them are:


Excretory organs	Excretory material, generated
Kidneys	Urine
Skin	Sweat
Lungs	CO_2 and water
Liver	Bile pigments (Bilirubin and Biliverdin)
Intestine	Excess salts of calcium, magnesium and iron
Mouth	Small amount of nitrogenous wastes through saliva
Eyes	Small amounts of nitrogenous wastes

5. In winter season excessive repeated urination occurs. Why does it happen?

A. i) In winter season the muscles contract to cope up with cold.
ii) As a result the body produces more that heat to regulated the body temperature.
iii) That means the rate of metabolic activities increases and more urine is produced.
iv) Due to cool atmosphere, the sweat production is also reduced.
v) Therefore as it is the only way to excrete excess water salt in winter season excessive repeated urination occurs.

6. Observe the diagram and describe the process of dialysis.

Haemodialysis



A. i) Dialysis machine is used to filter the blood of a person when both kidneys are damaged. The process is called 'haemodialysis'.
ii) In this process blood is taken out from the main artery, mixed with an anticoagulant, such as heparin, and then pumped into the apparatus called dialyzer.
iii) In this apparatus blood flows through channels or tubes.
iv) These tubes are embedded in the dialyzing fluid.
v) The membrane separates the blood flowing inside the tube and dialyzing, which has the same composition as that of plasma, except the nitrogenous wastes.
vi) As nitrogenous wastes are absent in dialyzing fluids, these substances from the blood move out freely, there by cleaning the blood of its wastes.
vii) This process is called 'dialysis'.

7. Analyse the following information and answer the questions.

Alkaloids	Part of plant	Uses
Quinine	Bark	Anti malarial drug
Nicotine	Leaves	Insecticide
Morphine	Fruits	Pain killer, sedative
Caffeine	Seeds	Central Nervous System stimulant
Pyrethroids	Flowers	Insecticides
Scopolamine	Fruits, flowers	Sedative

i) *Which parts of the plants are used as alkaloids?*
A. Bark, leaves, flowers, seeds, stem etc.
ii) *What are the alkaloids which are used to control the diseases that occur in plants?*
A. Nicotine and Pyrethroids.
iii) *Name the parts of the plant from which we get alkaloids used as sedative*
A. Fruits and flowers
iv) *Name the alkaloid which is used to prevent malaria.*
A. Quinine

‘కలిమిగల లోభికన్నను విలసితముగ పేద మేలు..’



డాక్టర్ పి.వి.సుబ్బారావు
సబ్జెక్టు నిపుణులు

ఏపీ టెట్ తెలుగు ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. ‘స్వాతంత్ర్యపు జెండా’ గేయ రచయిత ఎవరు?
   1) వేదుల సత్యనారాయణ శాస్త్రి
   2) దేవులపల్లి కృష్ణశాస్త్రి
   3) శంకరంబాడి సుందరాచార్య
   4) గరిమెళ్ల సత్యనారాయణ
2. కింది వాటిలో దేవులపల్లి కృష్ణశాస్త్రి రచన కానిది ఏది?
   1) కృష్ణపక్షం 2) ఊర్వశి
   3) ప్రవాసం 4) రుద్రవీణ
3. ‘జారిన గుండె’ పాఠ్యభాగ రచయిత?
   1) మధురాంతకం నరేంద్ర
   2) మధురాంతకం రాజారాం
   3) శాంతి నారాయణ
   4) మధురాంతకం మహేంద్ర
4. ‘జారిన గుండె’ పాఠ్యభాగం ఏ జిల్లా మాండలికంలో ఉంది?
   1) నెల్లూరు 2) కడప
   3) చిత్తూరు 4) గుంటూరు
5. సుమతి శతకకర్త ఎవరు?
   1) సోమన 2) బద్దెన
   3) మారన 4) మంచెన
6. సుమతి శతక పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
   1) తేటగీతి 2) ఆటవెలది
   3) చంపకమాల 4) కందం
7. ‘ఒరులేయని యొనరించిన
   నరవర! యప్రియము తనమనంబునకగు తా
   నొరులకు నవిసేయకునికి
   పరాయణము పరమధర్మ పథంబులకెల్లన్’
   ఈ నీతిపద్యం రచయిత ఎవరు?
   1) బద్దెన 2) తిక్కన
   3) వేమన 4) ఎర్రన
8. ‘మ్రోగిన గంటలు’ పాఠ్యభాగ రచయిత?
   1) గురజాడ 2) కృష్ణశాస్త్రి
   3) కరుణశ్రీ 4) స్ఫూర్తిశ్రీ
9. కరుణశ్రీ అసలు పేరు?
   1) జంధ్యాల శంకరశాస్త్రి
   2) జంధ్యాల జయకృష్ణశాస్త్రి
   3) జంధ్యాల రామశాస్త్రి
   4) జంధ్యాల పాపయ్యశాస్త్రి
10. ఆరుద్ర అసలు పేరు?
    1) భాగవతుల శంకరశాస్త్రి
    2) భాగవతుల సదానంద శాస్త్రి
    3) భాగవతుల సదాశివశంకర శాస్త్రి
    4) భాగవతుల పూర్ణానంద శాస్త్రి
11. ఆరుద్ర రచించిన త్వమేవాహం, కూనలమ్మ పదాలు వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
    1) పద్యకావ్యం, గేయకావ్యం
    2) గేయకావ్యం, పద కవిత్వం
    3) గేయకావ్యం, వచన కవిత
    4) వచన కావ్యం, పద్య కవిత
12. ఆరుద్రకు ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రదానం చేసిన బిరుదు?
    1) డాక్టరేట్ 2) డి. లిట్.
    3) కళాప్రపూర్ణ 4) సర్వ కళావిశారద
13. ‘కుసుమోపదేశం’ పాఠ్యభాగ రచయిత?
    1) దాశరథి కృష్ణమాచార్యులు
    2) వానమామలై వరదాచార్యులు
    3) కాళోజీ నారాయణ రావు
    4) కరుణశ్రీ
14. కింది వాటిలో వానమామలై వరదాచార్యుల బిరుదు ఏది?
    1) అభినవ పోతన 2) అభినవ కాళిదాసు
    3) మధురకవి 4) పైవన్నీ
15. వానమామలై వరదాచార్యుల రచనలు ‘పోతన చరిత్రం’ ‘రైతుబిడ్డ’ వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
    1) పద్యకావ్యం, బుర్రకథ
    2) గేయకావ్యం, పద్యకావ్యం
    3) వచన కావ్యం, బుర్రకథ
    4) పద్యకావ్యం, హరికథ
16. ‘గువ్వల చెన్న శతకం’ పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
    1) తేటగీతి 2) ఆటవెలది
    3) ఉత్పలమాల 4) కందం
17. ‘సుభాషిత రత్నావళి’ శతక రచయిత?
    1) ఎలకూచి బాలసరస్వతి
    2) ఏనుగు లక్ష్మణకవి 3) చిన్నయసూరి
    4) వీరేశలింగం పంతులు
18. ‘కలిమిగల లోభికన్నను
    విలసితముగ పేద మేలు వితరణి యైనన్..’
    అనే పద్యపాదాలు ఏ శతకం లోనివి?
    1) వేమన 2) సుమతి
    3) గువ్వల చెన్న శతకం
    4) కుమారి శతకం
19. జాషువా రచించిన ‘శిల్పి’ పాఠ్యభాగం ఖండకావ్యంలోని ఏ భాగం నుంచి గ్రహించారు?
    1) రెండో భాగం 2) మూడో భాగం
    3) ఐదో భాగం 4) మొదటి భాగం
20. ‘అతిథి మర్యాద’ పాఠ్యభాగ రచయిత?
    1) కరుణశ్రీ 2) ఉషశ్రీ
    3) స్మితశ్రీ 4) హితశ్రీ
21. ఉషశ్రీ పూర్తిపేరు?
    1) చామర్తి కనకయ్య
    2) పురాణపండ మల్లయ్యశాస్త్రి
    3) పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు
    4) పురాణం సుబ్రహ్మణ్య శర్మ
22. నరసింహ శతకకర్త ఎవరు?
    1) మారద వెంకయ్య
    2) శేషప్ప కవి
    3) గోగులపాటి కూర్మనాథ కవి
    4) ఉత్పల సత్యనారాయణాచార్యులు
23. నరసింహ శతకంలో పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
    1) ఉత్పలమాల 2) చంపకమాల
    3) సీసం 4) కందం
24. ‘పత్రికొకటియున్న పదివేల సైన్యమూ
    పత్రికొక్కటున్న మిత్రకోటి..’
    అని చెప్పిన శతకకర్త?
    1) వేమన 2) బద్దెన
    3) నార్ల వెంకటేశ్వరరావు
    4) గువ్వల చెన్నడు
25. సభారంజన శతకకర్త ఎవరు?
    1) నార్ల వెంకటేశ్వరరావు
    2) ఏలూరుపాటి అనంతరామయ్య
    3) పక్కి వెంకట నరసయ్య
    4) గుండవరపు లక్ష్మీనారాయణ
26. ‘సభారంజక శతకం’ ఏ ఛందస్సులో ఉంది?
    1) తేటగీతి 2) కందం
    3) ఆటవెలది 4) చంపకమాల
27. ‘మిత్ర సాహస్రి’ శతక కర్త?
    1) మారద వెంకయ్య
    2) కంచర్ల గోపన్న
    3) నార్ల వెంకటేశ్వరరావు
    4) కొండూరి వీర రాఘవాచార్యులు
28. ‘మిత్ర సాహస్రి’ శతకం ఏ ఛందస్సులో ఉంది?
    1) కందం 2) ఉత్పలమాల
    3) ఆటవెలది 4) సీసం
29. ‘చదువు జీర్ణమైన స్వాంతంబు పండును
    తిండి జీర్ణమైన నిండు బలము..’
    ఈ పాదాలు ఏ శతకం లోనివి?
    1) భాస్కర శతకం 2) వెంకటేశ శతకం
    3) సభారంజన శతకం
    4) మిత్ర సాహస్రి శతకం
30. నండూరి సుబ్బారావు రచించిన ‘హద్దులు–హద్దులు’ పాఠ్యభాగం ఏ ప్రక్రియకు చెందింది?
    1) కథానిక 2) నాటిక
    3) నాటకం 4) గల్పిక
31. శ్రీశ్రీ ‘ప్రతిజ్ఞ’ ఖండికను ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
    1) ఖడ్గసృష్టి 2) మరో ప్రస్థానం
    3) మహా ప్రస్థానం 4) సిప్రాలి
32. మార్క్సిస్టు ప్రణాళిక ఆధారంగా శ్రీశ్రీ రచించిన గేయం ఏది?
    1) జయభేరి 2) ప్రతిజ్ఞ
    3) నవ కవిత 4) దేశ చరిత్రలు
33. ‘మానవుడే నా సంగీతం– మనుష్యుడే నా సంగీతం’ అని పలికిన ఆధునిక కవి?
    1) దాశరథి 2) సినారె
    3) శ్రీశ్రీ 4) ఆరుద్ర
34. శ్రీశ్రీ ‘చైతన్య స్రవంతి పద్ధతి’ని ఏ రచనలో ప్రవేశపెట్టాడు?
    1) రేడియో నాటికలు
    2) కార్టూన్ కవితలు 3) సిప్రాలి
    4) చరమరాత్రి కథలు
35. ‘గులాబీ అత్తరు’ కథానిక రచయిత ఎవరు?
    1) శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి
    2) వేలూరి శివరామశాస్త్రి
    3) మాడపాటి హనుమంతరావు
    4) మునిమాణిక్యం నరసింహారావు
36. ‘ప్రకృతి ఒడిలో’ పాఠ్యభాగ రచయిత?
    1) ఎ.బి.కె. ప్రసాద్
    2) నార్ల వెంకటేశ్వరరావు
    3) కొడవటిగంటి కుటుంబరావు
    4) నండూరి రామ్మోహనరావు
37. ‘సందేశం’ పాఠ్యభాగ రచయిత ఎవరు?
    1) దాశరథి 2) బోయి భీమన్న
    3) జాషువా 4) ఎస్.టి. జ్ఞానానంద కవి
38. ‘కూలీ నుంచి కళాప్రపూర్ణ వరకు’ అనే స్వీయ చరిత్ర ఎవరిది?
    1) బోయి భీమన్న
    2) తుమ్మల సీతారామమూర్తి
    3) ఎస్.టి. జ్ఞానానంద కవి
    4) జాషువా
39. కింది వాటిలో జ్ఞానానంద కవి రచన కానిది?
    1) దీనబంధు శతకం 2) ఆమ్రపాలి
    3) పాంచజన్యం 4) క్రీస్తు చరిత్ర
40. ‘ఎందుకు పారేస్తా నాన్నా!’ పాఠ్యభాగ రచయిత ఎవరు?
    1) కాళీపట్నం రామారావు
    2) చాగంటి సోమయాజులు
    3) అట్టాడ అప్పలనాయుడు
    4) మునిమాణిక్యం నరసింహారావు
41. చాగంటి సోమయాజులు కథల్లో సామాజిక చిత్రీకరణ ఉన్న కథ ఏది?
    1) కుంకుడాకు 2) ఎంపు
    3) భల్లూక స్వప్నం 4) పైవన్నీ
42. ‘కళింగ కథానికలు’ సంపాదకులు ఎవరు?
    1) కాళీపట్నం రామారావు
    2) చాగంటి సోమయాజులు
    3) అట్టాడ అప్పలనాయుడు
    4) గెంటాడ గౌరినాయుడు
43. ‘ప్రకటన’ పాఠ్యభాగాన్ని తిలక్ రచించిన ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
    1) గోరువంకలు 2) తిలక్ కథలు
    3) అమృతం కురిసిన రాత్రి
    4) తిలక్ నాటికలు
44. తిలక్ రచనలు ‘అమృతం కురిసిన రాత్రి’ ‘సుశీల పెళ్లి’ వరుసగా ఏ ప్రక్రియలకు చెందినవి?
    1) పద్యకావ్యం, కథానిక
    2) వచన కవిత్వం, నాటిక
    3) గేయకావ్యం, కథానిక
    4) ఖండకావ్యం, నాటకం
45. తిలక్ ‘అమృతం కురిసిన రాత్రి’ కవితా సంపుటికి లభించిన సాహితీ పురస్కారం?
    1) మూర్తిదేవీ పురస్కారం
    2) కబీర్ సమ్మాన్ పురస్కారం
    3) కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం
    4) జ్ఞానపీఠ్ పురస్కారం
46. ‘ఆలోచనం’ పాఠ్యభాగం దాశరథి రచించిన ఏ గ్రంథం లోనిది?
    1) ఆలోచనాలోచనం 2) అగ్నిధార
    3) మహాంధ్రోదయం 4) రుద్రవీణ
47. దాశరథి రచించిన ఏ గ్రంథానికి ‘కేంద్ర సాహిత్య అకాడమీ’ పురస్కారం లభించింది?
    1) కవితా పుష్పకం 2) రుద్రవీణ
    3) తిమిరంతో సమరం 4) పునర్నవం
48. ఆంధ్రప్రదేశ్ చివరి ఆస్థాన కవి ఎవరు?
    1) విశ్వనాథ సత్యనారాయణ
    2) చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి
    3) శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి
    4) దాశరథి
49. ‘కరపత్రం’ పాఠ్యభాగ మూల రచయిత?
    1) ఆచార్య జి. నాగయ్య
    2) ఆచార్య గల్లా చలపతి
    3) ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి
    4) ఆచార్య రాచపాలెం చంద్రశేఖర రెడ్డి
50. తిక్కన ‘నిర్వచనోత్తర రామాయణం’ ఏ కోవకు చెందిన కావ్యం?
    1) చంపూ కావ్యం 2) గద్య కావ్యం
    3) ద్విపద కావ్యం 4) పద్య కావ్యం
51. సర్వేశ్వర శతకకర్త ఎవరు?
    1) పాల్కురికి సోమనాథుడు
    2) యథావాక్కుల అన్నమయ్య
    3) కరుణశ్రీ 4) మారద వెంకయ్య
52. ‘రంగదరాతిభంగ, ఖగరాజతురంగ విపత్పరం పరోత్తుంగ’ అనే పద్య పాదం ఏ శతకం లోనిది?
    1) భాస్కర శతకం 2) శ్రీభర్గ శతకం
    3) దాశరథి శతకం 4) రాజశేఖర శతకం
53. ‘రామదాసు’గా పేరొందిన శతకకర్త?
    1) మారద వెంకయ్య
    2) యథావాక్కుల అన్నమయ్య
    3) తాళ్లపాక పెద తిరుమలాచార్యులు
    4) కంచర్ల గోపన్న
54. రాజశేఖర శతకకర్త ఎవరు?
    1) బమ్మెర పోతన 2) ధూర్జటి
    3) సత్యవోలు సుందర కవి
    4) అయ్యలరాజు రామభద్రుడు
55. శ్రీభర్గ శతకకర్త ఎవరు?
    1) కూచిమంచి తిమ్మకవి
    2) పోతన 3) పాల్కురికి సోమన
    4) ధూర్జటి
56. ‘గాజుం బూస యనర్ఘ రత్నమగునా? కాకంబు రాయంచ యౌనా?’ అనే పద్యపాదం ఏ శతకం లోనిది?
    1) సుమతి శతకం 2) రాజశేఖర శతకం
    3) శ్రీభర్గ శతకం 4) సర్వేశ్వర శతకం
57. ‘ఆడిన మాట’ పాఠ్యభాగం ఏ గ్రంథం లోనిది?
    1) హరిశ్చంద్రోపాఖ్యానం
    2) భోజరాజీయం 3) శివతాండవం
    4) ఆంధ్రావళి
58. అనంతామాత్యుడు రచించిన ‘భోజరాజీయం’ ‘రసార్ణవం’ వరుసగా ఏయే ప్రక్రియలకు చెందిన గ్రంథాలు?
    1) కథాకావ్యం, ఛందోగ్రంథం
    2) నీతిశాస్త్ర గ్రంథం, అలంకార శాస్త్ర గ్రంథం
    3) కథాకావ్యం, అలంకార శాస్త్ర గ్రంథం
    4) గేయకావ్యం, ఛందోగ్రంథం
59. ‘స్వభాష’ పాఠ్యభాగాన్ని పానుగంటి రచించిన ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
    1) సాక్షి వ్యాసాలు – రెండో సంపుటి
    2) సాక్షి వ్యాసాలు – మూడో సంపుటి
    3) సాక్షి వ్యాసాలు – మొదటి సంపుటి
    4) సాక్షి వ్యాసాలు – నాలుగో సంపుటి
60. పానుగంటి రచించిన ‘సారంగ ధర’, ‘సాక్షి’ వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
    1) పద్యకావ్యం, వ్యాస సంపుటి
    2) చారిత్రక నాటకం, అధిక్షేప వ్యాస సంపుటి
    3) పౌరాణిక నాటకం, గేయ కావ్యం
    4) సాంఘిక నాటకం, విమర్శ వ్యాస సంపుటి

సమాధానాలు

1) 2	2) 4	3) 2	4) 3	5) 2
6) 4	7) 2	8) 3	9) 4	10) 3
11) 2	12) 3	13) 2	14) 4	15) 1
16) 4	17) 2	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 3	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 4	30) 2
31) 3	32) 2	33) 3	34) 4	35) 1
36) 3	37) 4	38) 3	39) 4	40) 2
41) 4	42) 2	43) 3	44) 2	45) 3
46) 2	47) 3	48) 4	49) 2	50) 4
51) 2	52) 3	53) 4	54) 3	55) 1
56) 3	57) 2	58) 3	59) 2	60) 2

ప్రవేశాలు

కామన్ లా అడ్మిషన్ టెస్ట్ - 2018

దేశంలోని ప్రముఖ న్యాయ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలకు నిర్వహించే ‘క్లాట్ – 2018’ (కామన్ లా అడ్మిషన్ టెస్ట్)కు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.


వివరాలు..

- **అండర్ గ్రాడ్యుయేట్ కోర్సు**
  అర్హత: ఇంటర్ లేదా తత్సమానం ఉత్తీర్ణత.
  కోర్సు వ్యవధి: ఐదేళ్లు.
- **పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సు**
  అర్హత: ఎల్.ఎల్.బి. లేదా తత్సమానం ఉత్తీర్ణత.
  కోర్సు వ్యవధి: ఏడాది
- **ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది:** మార్చి 31.
- **పరీక్ష తేది:** మే 13.

పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు.
వెబ్‌సైట్: www.clat.ac.in

నాన్నా చెప్పవా

తేనెటీగలు ఎంత దూరం ప్రయాణిస్తాయి?



సృష్టిలో....తమకు కావలసిన వాటి కోసం బాగా శ్రమపడే జీవుల్లో తేనెటీగ కూడా ఒకటి. కొన్ని భౌతిక మరియు రసాయనిక చర్యల సాయంతో తేనెగా మారే పూల మకరందం కోసం ఇవి ప్రతిరోజూ అనేక మైళ్ళ దూరం ప్రయాణిస్తాయి.

తేనెటీగల శరీరంలో 'హనీస్టుమక్' అనబడే ఒక ప్రత్యేకమైన ఉదరం ఉంటుంది. తాము సేకరించే మకరం దాన్ని తేనెటీగలు ఈ భాగంలోనే నిల్వ ఉంచుతాయి. అయితే ఇందులో కేవలం 60–70 మిల్లీగ్రాముల మకరందాన్ని మాత్రమే ఇవి ఉంచుకోగల్గుతాయి. ఈ కొద్దిపాటి మకరందం కోసం ఒక తేనె టీగ 1500 నుంచి 2000 దాకా పూలను సందర్శించాల్సి వస్తుంది. మొత్తానికి ఒక చెంచాడు తేనెను ఉత్పత్తి చేయడం కోసం ఒక తేనెటీగ 4000కు పైగా పూల నుంచి మకరందాన్ని సేకరించాలి. అంటే ఒక కిలో తేనెను ఉత్పత్తి చేసేందుకై తేనెటీగలు ఒక లక్షన్నరకు పైగా పూలను సందర్శించాల్సి ఉంటుంది.

పూల నుంచి మకరందాన్ని సేకరిం చడం కోసం సాధారణ తేనెటీగలు 2 మైళ్ల దాకాపోతే, పెద్ద తేనెటీగలు 3 మైళ్ల దూరం దాకా పోతాయి. తమ నివాస ప్రాంతం నుండి దశల వారీగా ఇంత దూరం దాకా పోవడం ఒక ఎత్తైతే, ఈ పరిధిలో ఒక పువ్వు నుంచి మరో పువ్వుకి పోవడం ఇంకో ఎత్తు.

కూలీ తేనెటీగలు (సంచార రకాలని) పొద్దున్నే తమ గూటిని వదిలిపెట్టి, సూర్యాస్తమయం అయ్యేదాకా మకరం దాన్ని సేకరిస్తూనే ఉంటాయి. ఈ పద్ధ తిలో ఒక్కో తేనెటీగ తన జీవితకాలంలో ఒక టేబుల్‌స్పూన్ అంత తేనెను ఉత్పత్తి చేయగల్గుతుంది.

ఒక్కో తేనెపట్టులో 10వేల నుంచి 90 వేల దాకా తేనెటీగలు వుంటాయి. వీటిలో కూలీ తేనెటీగలు ఒక కిలోగ్రాము తేనె ఉత్పత్తి కోసం తమ జీవిత కాలంలో సుమారు 6.66 లక్షల మైళ్ల దూరం ప్రయాణిస్తాయి. అంటే సుమారు 11ల క్షల కిలోమీటర్ల దూరమన్న మాట! అంటే ఈ భూగోళాన్ని భూమధ్యరేఖ మీదుగా సుమారు 25 సార్లు చుట్టి వచ్చినంత దూరమన్న మాట!

అన్నట్లు సాధారణంగా తేనెటీగలు గంటకు 11.6 కి.మీ.ల వేగంతో ప్రయా ణించగల్గుతాయి. వేగంగా ప్రయాణించ గలిగే కీటకాలలో వీటిది 10వ స్థానం.



అంకెలు కలపండి


రంగులు వేయండి







ఈ రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.



చుట్టూ ఉన్న బొమ్మలతో మధ్యలో ఉన్న పజిల్‌ను పూరించండి.



W	I	H	V	V	A	X	R	N	R	Z	G	O	A	L	S	A	Z	Y	F
G	R	B	K	G	Z	T	Y	Z	I	Z	Z	J	Q	C	O	M	P	X	B
M	D	M	B	T	B	K	T	P	X	N	S	L	T	K	C	X	X	W	T
M	I	Q	C	R	A	E	Y	W	E	N	O	Z	J	K	S	K	R	N	H
L	P	D	M	V	X	P	N	Z	J	L	O	V	Z	V	Y	D	Z	Q	G
G	P	E	X	A	X	K	O	Q	N	C	O	U	N	T	D	O	W	N	I
F	V	Z	N	D	S	S	M	B	P	C	Y	W	V	F	T	W	F	B	N
T	R	S	P	S	P	A	R	K	L	E	R	S	H	Q	T	O	J	A	D
P	J	O	L	B	Y	V	M	S	Y	L	N	N	N	R	C	A	F	L	I
Y	L	P	E	N	S	K	R	O	W	E	R	I	F	Z	N	Y	C	L	M
X	J	K	E	B	D	P	P	G	W	B	K	N	J	U	G	J	W	O	J
W	I	S	C	F	S	F	L	D	B	R	G	P	A	J	E	X	A	O	K
Q	S	C	A	O	W	D	J	R	M	A	W	R	T	J	H	Q	H	N	C
F	R	Q	K	J	N	W	P	A	R	T	Y	P	O	P	P	E	R	S	O
K	E	P	A	U	J	F	G	X	M	I	Z	X	R	T	S	X	K	Q	L
V	E	N	R	I	Y	E	E	B	G	O	Q	Y	I	U	P	H	K	Y	C
Y	H	I	S	I	R	E	O	T	J	N	O	I	T	U	L	O	S	E	R
Q	C	S	H	A	P	P	Y	G	T	B	O	U	V	C	D	L	R	Z	G
R	M	Q	G	Q	X	Y	B	N	O	I	S	E	M	A	K	E	R	G	F
N	A	E	N	K	V	K	T	Y	F	H	R	R	A	Y	R	Y	I	A	V

Countdown	Celebration	New Year	Party Poppers
Confetti	Fireworks	Clock	Noisemaker
Midnight	January	Cheers	Resolution
Balloons	Happy	Goals	Sparklers

కింద కొన్ని పదాలు ఉన్నాయి. ఈ పజిల్‌లో ఆ పదాలు ఎక్కడ ఉన్నాయో కనిపెట్టండి చూద్దాం!





నేత్రపర్వం.. ధనుర్మాస ఉత్సవం



శ్రీవారి క్షేత్రంలో స్వామి, అమ్మవార్లకు హారతులు పడుతున్న భక్తజనం

ద్వారకాతిరుమల : చినవెంకన్న క్షేత్రంలో సోమవారం ఉదయం జరిగిన ధనుర్మాస ఉత్సవం భక్తులకు నేత్ర పర్వమైంది. స్వామి, అమ్మవార్లు తొళక్క వాహనంపై కొలువు దీరి క్షేత్ర పుర వీధుల్లో ఊరేగారు. ముందుగా ఆలయం లో ఉత్సవ మూర్తులను తొళక్క వాహనంపై ఉంచి ప్రత్యేక పుష్పాలంకారాలు చేశారు. ఆ తరువాత మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, అర్చకులు, పండితుల వేద మంత్రోచ్ఛరణలు, గజసేవ నడుమ తిరువీధుల్లో ఊరేగించారు. ఆలయ ప్రధాన కూడలిలో ఉన్న విలాస మండపంలో శ్రీవారిని, అమ్మవార్లను ఉంచి అర్చకులు విశేష పూజలు జరిపారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. నూతన సంవత్సరం తొలి రోజున తమ ఇంట ముగింటకు వచ్చిన శ్రీవారికి పెద్ద ఎత్తున భక్తులు హారతులు పట్టారు.

విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి



ఏపీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈఓ రేణుక

ఏలూరు (ఆర్‌ఆర్ పేట) : ఉపాధ్యాయులు విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుక పిలుపునిచ్చారు. సోమవారం తనను కలిసిన ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులతో ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది రాష్ట్రంలో జిల్లాను ఉత్తమ స్థానంలో నిలపడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం ఏపీటీఎఫ్ నాయకులు జిల్లా పరిషత్ అధ్యక్షుడు ముళ్లపూడి బాపిరాజు, జిల్లా పరిషత్ సీఈఓ సత్యనారాయణ, సర్వశిక్ష అబియాన్ పీఓ వి.బ్రహ్మానందరెడ్డి తదితర అధికారులను కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.ఆయా అధికారులను, ప్రజా ప్రతినిధులను కలిసిన వారిలో ఏపీటీఎఫ్ నాయకులు పీఎన్‌వీ ప్రసాదరావు, బీఏ సాల్మన్‌రాజు, టి. రామారావు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీలో పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ



ఏలూరు (ఆర్‌ఆర్‌పేట) : ఇటీవల ఒంగోలు పేస్ కళాశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారని ఆ కళాశాల ప్రిన్సిపల్ కేవీఎస్ వరప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక సీఆర్‌ఆర్ విద్యా సంస్థల పరిపాలనా భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో పాలకమండలి అధ్యక్ష, కార్యదర్శులు కొమ్మారెడ్డి రాంబాబు, ఎన్‌వీకే దుర్గారావు తదితరులు కబడ్డీ జట్టును అభినందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఫీజు, హాస్టల్ ఫీజుల్లో రాయితీ కల్పిస్తామని ప్రకటించారు. రూ.లక్షల విలువైన మ్యాట్‌ను కొనుగోలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీఆర్‌ఆర్ మహిళా కళాశాల కరస్పాండెంట్ చలసాని విశ్వనాథరావు, పీజీ కళాశాల కరస్పాండెంట్ వంకినేని రఘు కుమార్, కబడ్డీ కోచ్ పీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఫుట్‌బాల్ జట్టు ఎంపిక

ఏలూరు రూరల్ : కృష్ణా జిల్లా మైలవరంలో మంగళవారం నుంచి ఐదో తేదీ వరకు రాష్ట్రస్థాయి సీనియర్ ఫుట్‌బాల్ పోటీలు జరగనున్నాయని జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి బెల్లంకొండ సుబ్బారావు తెలిపారు. సోమవారం ఆయన ఏలూరులో జిల్లా జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారుల్లో ప్రతిభ చాటిన వారిని ఎంపిక చేశామని వివరించారు. పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టు ప్రతిభ చాటి విజయం సాధించాలని అన్నారు.

8నుంచి సంక్రాంతి యువజనోత్సవాలు

ఏలూరు(ఆర్‌ఆర్‌పేట) :

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రం ఏలూరులో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో 14వ సంక్రాంతి యువజనోత్సవాలు నిర్వహించనున్నట్టు ఎమ్మెల్సీ, యువజనోత్సవాల ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షుడు రాము సూర్యారావు తెలిపారు. సోమవారం స్థానిక యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరులసమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ రోజుల్లో యువత క్రీడలపై ఆసక్తి పెంచుకునేందుకు ప్రజాసంఘాలు క్రీడా పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా 8 నుంచి 13 వరకు సీఆర్ రెడ్డి కళాశాల క్రీడా ప్రాంగణంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తామని, ఈనెల 12న స్థానిక కాశీ విశ్వేశ్వర కల్యాణ మండపంలో జిల్లా స్థాయి చెస్ పోటీలు జరుగుతాయన్నారు. ఆహ్వాన సంఘం అధ్యక్షుడు ఎల్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సంక్రాంతి రోజులైన 13, 14, 15 తేదీల్లో ఏలూరు నగరం చుట్టుపక్కల తమ కమిటీ ఆధ్వర్యంలో 40 చోట్ల మహిళలు, విద్యార్థులు, యువజనులకు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తామన్నారు. మానవత సంస్థ జిల్లా పూర్వపు అధ్యక్షుడు ఆలపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు, కళాకారుల్లో సృజనాత్మకత పెంచేందుకు షార్ట్ ఫిల్మ్ పోటీలను 13న కాశీ విశ్వేశ్వర కల్యాణ మండపంలో ఏర్పాటు చేశామన్నారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి.శివకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వమే సంక్రాంతి రోజుల్లో ఆటలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీహెచ్ భరత్, కాలి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



యువజనోత్సవ బ్రోచర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

అలరించిన 'నువ్వా-నేనా'

భీమవరం:

పట్టణంలోని పొట్టి శ్రీరాములు మున్సిపల్ గరల్స్ హైస్కూల్ సెంటర్‌లోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన నువ్వా-నేనా డ్యాన్స్ పోటీలు అలరించాయి. స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో జరిగిన ఈ పోటీల్లో సుమారు 50 మంది పాల్గొన్నారు. డ్యాన్స్ మాస్టార్ గుంటి ప్రభు, అమర్ ఆర్ట్స్ శ్రీనివాస్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. డివైన్ డ్యాన్స్ గ్రూపు విజేతగా నిలిచింది. జీకే ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థుల దశావతారం డ్యాన్స్, ఎంజాయ్ గ్రూపులు తర్వాత స్థానాల్లో నిలిచాయి. గీతిక, నాని, కార్తీక్, మణికంఠ, తేజస్వని, మౌనిక స్రవంతి, నాట్యకుమారి తదితరులు కన్సొలేషన్ బహుమతులు గెలుచుకున్నట్టు పోటీల నిర్వహణ కమిటీ సభ్యుడు కె.నాగరాజు తెలిపారు.



విజేత డివైన్ డ్యాన్స్ గ్రూపునకు బహుమతి ప్రదానం



దశావతారం నృత్యాన్ని ప్రదర్శిస్తున్న దృశ్యం

ఫిబ్రవరి 10న క్షీరపురి ఫిలిం ఫెస్టివల్

పాలకొల్లు అర్బన్: కళలకు, కళాకారులకు కేంద్రమైన పాలకొల్లులో క్షీరపురి ఇంటర్నేషనల్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ మూడో వార్షికోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 10న బ్రాడీపేట బైపాస్ రోడ్డులో గల శ్రీరామచంద్ర గార్డెన్స్‌లో నిర్వహించడానికి కమిటీ సభ్యులు నిర్ణయించడం అభినందనీయమని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. సోమవారం ఫిలిం ఫెస్టివల్ కార్యాలయంలో కమిటీ చైర్మన్ ముత్యాల శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కమిటీ కన్వీనర్ డాక్టర్ కేఎస్‌పీఎన్ వర్మ మాట్లాడుతూ దీనికి సంబంధించిన ఎంట్రీలను ఈ నెల 25లోగా అందజేయాలన్నారు. బ్లూరే ఫార్మేట్‌లో ఎంపీ 3 లో 15 నిమిషాల వ్యవధిలో షార్ట్ ఫిలిం చిత్రీకరించాలన్నారు. ఫిబ్రవరి 2న జ్యూరీ కమిటీ సభ్యులు ప్రదర్శనకు అర్హత గల షార్ట్ ఫిల్మ్‌స్‌ను ఎంపిక చేస్తారన్నారు. వీటిని ఫిబ్రవరి 10న ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రదర్శిస్తారని చెప్పారు. పోటీల్లో పాల్గొనే షార్ట్ ఫిలిం రెండు సీడీలను ఫిలిం ఫెస్టివల్ ఆఫీసు, మావుళ్లమ్మపేట, సెల్: 9291464646, పాలకొల్లు, లేదా దీప్తి స్కూల్, మారుతి థియేటర్ పక్కన, సెల్: 92472 43918 94403 32799, పాలకొల్లుకి అందజేయాలన్నారు. ఫిలిం ఫెస్టివల్‌లో పాల్గొన్న ఉత్తమ షార్ట్ ఫిల్మ్‌స్‌ను ఎంపిక చేయడానికి న్యాయ నిర్ణేతలుగా జనార్ధన మహర్షి, రఘు, ఎల్బీ శ్రీరామ్, స్వప్న సుందరి, ఉమామహేశ్వరరావు, తనికెళ్ల భరణి, కృష్ణుడు వ్యవహరించనున్నట్లు చెప్పారు. బహుమతులు అందజేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు, అధికారులు హాజరవుతారని ఆయన చెప్పారు. విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ చేగొండి వెంకట హరరామజోగయ్య, కేశిరాజు రాంప్రసాద్, రావూరి వెంకట అప్పారావు, గొర్ల శ్రీనివాస్, సోమంచి శ్రీనివాసశాస్త్రి, బొక్కా రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో క్షీరపురి షార్ట్ ఫిలిం ఫెస్టివల్ వివరాలు వెల్లడిస్తున్న మాజీ ఎంపీ జోగయ్య, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తదితరులు

కనువిందు చేసిన కూచిపూడి నృత్యాలు

ఏలూరు(ఆర్‌ఆర్‌పేట) : స్థానిక రామచంద్రరావు పేట వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న స్వామి వారి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం నగరానికి చెందిన కూచిపూడి నాట్య నిలయం ఆధ్వర్యంలో బి.స్వర్ణలత శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారులు శ్రియ, నవ్య, శ్రవంతి, రేహజ్ఞ, లిఖిత, మనో విద్య, త్రిపుర, మేఘన, హంసిని, నివేదిత, హాసి, మృదుల, ధాత్రి, జిషిత, త్రీద, గీతిక, తేజస్విని, ఆనంది, నిహారిక, అఖిల, తేజ, షాలిక, సౌమ్య, ప్రీతి, హర్షిత, భవ్య, మీనాక్షి, యశ్విని, ఖ్యాతి, దీక్షలతో పాటు నాట్యాచారిణి స్వర్ణలత పలు గీతాలకు నృత్యాలు ప్రదర్శించారు. పలుకు తేనెల తల్లి, భామా కలాపం, ముద్దుగారే యశోద, విన్నపాలు వినవలె, నారాయణతే, తందనానా, దశావతారాలు, కొలువైతివా రంగసాయి తదితర కీర్తనలకు వారు ప్రదర్శించిన నృత్యాలు అబ్బుర పరిచాయి. తొలుత మైలవరపు లక్ష్మీ నరసింహం యోగ వాశిష్టం అనే అంశంపై ఆధ్యాత్మిక ప్రసంగం, ఇంద్రగంటి త్యాగరాజు బృందం శాస్త్రీయ భక్తి సంగీత విభావరి వీనుల విందు చేశాయి.



కూచిపూడి నృత్యాల్లోని కొన్ని భంగిమలు





కడదాకా నీవెంటే..





ఎవరో తెలియదు.. ఎందుకో తెలియదు.. వైఎస్ రాజశేఖరరెడ్డిపై ప్రేమాభిమానాలు పెంచుకున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉండాలని నిశ్చయించుకున్నారు. వందల కిలోమీటర్ల దూరం నడుస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు.. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన వైఎస్.ప్రశాంత్, గుంటూరు జిల్లా మల్లయపాళెంకు చెందిన లంకపోటు సుబ్బారెడ్డి. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఓదార్పు యాత్ర.. వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్రల్లో తుదివరకు నడిచి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పుడు ప్రజాసంకల్పయాత్రలో ఇడుపులపాయ నుంచి నడుస్తూ వస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

–చిత్తూరు అర్బన్

మూగ వేదన!



తంబళ్లపల్లెలోని సిద్ధారెడ్డి కాలనీకి చెందిన డి రాజేశ్వరికి మాటలు రావు. పుట్టకతోనే మూగ. వికలాంగ పింఛన్ మంజూరు కోసం ముప్పుతిప్పలు పడాల్సి వస్తోంది. మాటలు రావని చెప్పడానికి సాక్ష్యం కావాలని అధికారులు చెప్పడంతో వైద్యుల వద్దకు వెళ్లింది. వారిచ్చిన ధ్రువీకరణ పత్రంలో 42 శాతం మాత్రమే వైకల్యం ఉండడంతో రాజేశ్వరి పింఛన్‌పై ఆశలు వదులుకుంది. పర్సెంటేజీతో పనిలేకుండా వైకల్యం ఉన్నవారందరికీ పింఛన్ ఇవ్వాలని రాజేశ్వరి తన సహాయకురాలి ద్వారా జగన్ వద్ద మొరపెట్టుకున్నారు.

– చిత్తూరు అర్బన్

ఎన్నాళ్లీ నోటీసులు?



'ఎప్పుడో బ్యాంకులో బంగారు కుదువబెట్టి లోను తీసుకున్నానప్పా. దాన్ని కట్టేసి వస్తువులు (ఆభరణాలు) కూడా తెచ్చేసినా. కానీ ఇంకా నేను అప్పు కట్టాలని బ్యాంకు వాళ్లు నోటీసులు పంపుతానే ఉండారు. ఎవుర్నిపోయి అడిగేదప్పా..' అంటూ కురబలకోట మండలం గొర్లవారిపల్లెకు చెందిన ఆనందరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కడపక్రాస్ వద్ద వైఎస్ జగన్‌తో పాటు ప్రజాసంకల్ప యాత్రలో నడిచిన ఆనందరెడ్డి తన బాధల్ని చెప్పుకున్నారు. చిన్నతిప్ప సముద్రం ఇండియన్ బ్యాంకులో బంగారు ఆభరణాలపై రుణం తీసుకుని చెల్లించేసినప్పటికీ ఇంకా బ్యాంకు అధికారుల నుంచి నోటీసులు వస్తూనే ఉన్నాయన్నారు.

కష్టాలు..కన్నీళ్లు



'అయ్యా.. ఓ ముఖ్యమంత్రి బిడ్డై ఉండి నువ్వీ ఎండలో తిరగతా ఉండావు. పగోడికీ వద్దయ్యా ఈ కట్టం. మాలాంటి కూలినాలీ సేసెటోళ్లని ఈ గవర్నమెంటు రోజుకో మోసం సేస్తా ఉండాది. లోనంతా తోసేస్తామన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు. ఎక్కడ కట్టించినారు..? అంతా మోసం. మీకండాగా మేముంటాం..' అంటూ చింపిరెడ్డిగారిపల్లెకు చెందిన రైతు చిన్నప్ప వైఎస్ జగన్ ఎదుట కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈయన్ను వైఎస్ జగన్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడంతో ఒక్కసారిగా ఉద్వేగానికిలోనై కన్నీళ్లు పెట్టుకున్నారు.

రూపాయి కూడా రాలేదు




'సామీ.. పొలంలో నీళ్లు లేవు. కూలీనాలీ చేసి బతకతా ఉండాం. పాడి కోసం బ్యాంకులో నగలు పెట్టి 2013లో డబ్బు తీసుకున్నా. ఎలక్షన్‌కు ముందు చంద్రబాబు రుణమాఫీ చేస్తామన్నారు. కానీ మాకేమీ సేయకపోవడంతో డబ్బు కట్టేసి నగలు తెచ్చుకున్నా. మళ్లీ రూ.64 వేలు లోను తీసుకున్నా. అది కూడా కట్టేసినా. కానీ నా అప్పును కొట్టేస్తా ఉండామని రుణమాఫీ కాయితాన్నిచ్చారు. బ్యాంక్‌కు వెళితే రూపాయి కూడా రాలేదని సెబుతా ఉండారు' అంటూ గుర్రంకొండ మండలం మర్రిమేకలపల్లెకు చెందిన రైతు పోటగనం నాగిరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సీటీఎం వద్ద జననేతను కలిసి ప్రభుత్వం తనకు అందచేసిన రుణమాఫీ పత్రాన్ని చూపించారు.

జనహితుడు



మదనపల్లె నియోజకవర్గంలోని చిన్నతిప్పసముద్రంలో సోమవారం ప్రజా సంకల్పయాత్రకు స్వాగతం పలుకుతున్న జనం



నాలుగేళ్ల టీడీపీ పాలన అంతా అస్తవ్యస్తం
రోజులు గడుస్తున్నా దరి చేరని సంక్షేమం
దోపిడీ రాజ్యంలో నలిగిపోతున్న జనం
అరాచక ప్రభుత్వం ఇంకెన్నాళ్లంటున్న ప్రజానీకం

నేనున్నానంటూ జననేత అడుగేసిన తరుణం
బడుగు బలహీన వర్గాల్లో గుండె నిండా ధైర్యం
నవరత్నాలతో వెల్లివిరిసిన ఆనందం
రాజన్న రాజ్యం మళ్లీ తెస్తారనే నమ్మకం

పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఆశయం
రైతు కష్టానికి ప్రతిఫలం దక్కాలనే ధ్యేయం
ప్రతి ఇంటా ఆనంద కాంతులు నింపాలనే లక్ష్యం
ఇదే జనహితుడి సంకల్పం.



జగన్‌కు అభివాదం చేస్తున్న మట్టివారిపల్లె గ్రామస్తులు



ఆర్‌సి కురవపల్లెలో రైతు కష్టాన్ని ఆలకిస్తూ..

- మరువలేని అభిమానం



వైఎస్సార్, జగన్ చిత్రపటాన్ని అందజేస్తున్న అభిమానులు

- మీ వెంటే..



జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అక్కాచెల్లెమ్మలు

- సంకల్ప సారథులు



ముదివేడు వద్ద పాదయాత్రలో ఎంపీ విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యేలు నారాయణస్వామి, సునీల్‌కుమార్

మధుర జ్ఞాపకం



సిద్ధారెడ్డిగారిపల్లెలో వైఎస్ జగన్‌తో చెల్లెమ్మల సెల్ఫీ

అవ్వకు భరోసా



కడప క్రాస్ వద్ద అవ్వను పలకరిస్తున్న మనవడు

కష్టాలు వింటూ..



అవ్వ కష్టాలు తెలుసుకుంటున్న జననేత

ప్రగతి రథానికి బాసటగా



వైఎస్ జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ కరచాలనం



మిద్దెపై నుంచి జగన్‌కు అభివాదం చేస్తున్న అభిమానులు

Praja Sankalpa Yaatra



సంకల్పానికి బాసటగా



అడ్డగిద్దవారిపల్లె వద్ద జగన్ రాక కోసం వేచి ఉన్న మహిళలు

- ఎదురుచూపు



మదనపల్లె : చిలకవారిపల్లెలో జననేతను చూసేందుకు..

- నవశకం



కాయలవారిపల్లెలో నవరత్నాలను వివరిస్తున్న జగన్

- ఆత్మీయ స్పర్శ



కడప క్రాస్ వద్ద ప్రయాణికులతో జగన్ కరచాలనం

- నేనున్నా..



అడ్డగిద్దవారిపల్లె వద్ద అక్కాచెల్లెమ్మలతో మాటామంతి